కర్నూలు | నంద్యాల వార్త
19 ఆగస్టు , 2024 సోమవారం పేజీలు 4

## వాకిటి శ్రీనివాసులును హత్య చేసిన ముద్దాయిలు అరెస్టు

**- ముద్దాయిలను పట్టుకోవడం చాకచక్యంగా వ్యవహరించిన పత్తికొండ అర్బన్ సిఐ ఏ జయన్న,ఎస్ఐ బి వీరేంద్ర**

**పత్తికొండ, ఆగస్టు 18, ప్రభాతవార్త**
మండల పరిధిలోని హోసూరు గ్రామంలో ఈ నెల 14వ తేదీన బుధవారం తెల్లవారుజామున 5గంటలకు హోసూరు శివారులో బహిర్భూమికి వెళ్లిన టిడిపి నేత వాకిటి శ్రీనివాసులును హత్య చేసిన ముద్దాయిలను అరెస్టు చేసినట్లు పత్తికొండ డిఎస్పీ శ్రీనివాసులు ఆచారి తెలిపారు. ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ముద్దాయిల అరెస్టు చూపి విలేకర్లతో మాట్లాడారు. వాకిటి శ్రీనివాసులు విగతజీవిగా కనిపించిన వెంటనే సమాచారం మేరకు పోలీసులు హుటాహుటిన వెళ్లి హత్య ఉదాంతాన్ని చేధించడం ప్రారంభించారన్నారు. జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు ఇన్వెస్టిగేషన్ ప్రారంభించామన్నారు. పత్తికొండ అర్బన్ సిఐ ఏ జయన్న, స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐ బి వీరేంద్రలు ముద్దాయిలను పట్టుకోవడంలో ఎంతో చాకచక్యంగా వ్యవహరించారన్నారు. హోసూరు గ్రామంలో గత కొంతకాలంగా తెలుగుదేశం వర్గాల మద్య వర్గ పోరాటం జరుగుతున్న దృష్ట్యా గ్రామంలో ఒకే పార్టీలో ఉన్న తెదేపా నాయకులు వాకిటి శ్రీనివాసులు యాదవ్,గుడిసె నరసింహులు యాదవ్ వీరి మద్యలో రాజకీయ రగడ లేయడంతో వీరి మద్యలో వర్గ విభేదాలతో గ్రామాన్ని గుప్పెట్లో పెట్టుకోవాలనే ఆలోచన విధానంతో ఇరువురు ఒకే పార్టీలోనే గ్రామ నాయకత్వాన్ని చేజిక్కించుకోవాలన్న ఆలోచన విధానంతో గత కొంతకాలం కింద గొడవల వల్ల హత్య ఉదంతానికి దారితీసిందన్నారు. హత్య చేసిన నింధితులను ఆదివారం డిఎస్పీ శ్రీనివాసులు



ఆచారి,పత్తికొండ అర్బన్ సిఐ జయన్న,దేవనకొండ సిఐ శ్రీనివాసులు,పత్తికొండ ఎస్ఐ వెంకటేశ్వర్లు,ఏఎస్ఐలు హేమ్లా నాయక్,క్రైమ్ పార్టీ పోలీసులు విజయ్,చక్రధర్, గోపాలకృష్ణ, హోంగార్డు అన్వర్ భాషల సమక్షంలో ముద్దాయిలు ఏ1 గుడిసె నరసింహులు యాదవ్,ఏ2 బోయ రామాంజనేయులు,ఏ3 ఉలినేని హరికృష్ణ,ఏ4 వడ్డే నరసింహులుతో పాటు వడ్డే కాశీనాథ్,వంశీలను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

## తుంగభద్ర ఆపరేషన్ సక్సెస్..

**- ఆగిన నీటి వృథా...**



**హాలహర్వి, ఆగస్టు18, ప్రభాతవార్త;**
తుంగభద్ర డ్యాంలో కొట్టుకుపోయిన 19వ గేట్ స్థానంలో శనివారం విజయవంతంగా స్టాప్ లాగ్ గేట్‌ను ఏర్పాటు చేశారు. దీంతో నీటి వృథా ఆగింది. స్టాప్ లాగ్ గేట్ ఏర్పాటు చేయడంతో అధికారులు అన్ని గేట్లు మూసివేసి నీటి వృథాను అరికట్టి నీరు నిల్వ చేస్తున్నారు. స్టాప్ లాగ్ గేట్ ఏర్పాటు చేయడంతో అధికారులు 30 టీఎంసీల నీటిని అరికట్టినట్లు అయ్యింది. ఆరు రోజుల్లో 42 టీఎంసీల నీరు దిగువకు విడుదల చేశారు. ప్రస్తుతం డ్యాంలో 70 టీఎంసీల నీరు నిల్వ ఉందని డ్యాం అధికారులు తెలిపారు.



## అంగరంగ వైభవంగా ప్రారంభమైన.. శ్రీ రాఘవేంద్రస్వామి సప్త రాత్రోత్సవాలు

- **ధ్వజారోహనంతో ఉత్సవాలకు పీఠాధిపతి అంకురార్పణ**
- **గోపూజ,అశ్వపూజ,జ్యోతి ప్రజ్వలనతో ఉత్సవాలు ప్రారంభం**
- **బృందావనానికి టిటిడి పట్టువస్త్రాలు సమర్పణ**
- **బృందావనానికి ప్రత్యేక పూజలు**
- **శ్రీ రాఘవేంద్రస్వామిని దర్శించుకున్న డిఐజి**





**మంత్రాలయం, ఆగస్టు 18, ప్రభాతవార్త:**
దక్షిణ భారతదేశంలో రెండవ తిరుపతిగా పేరుగాంచిన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి 352వ సప్త రాత్రోత ్సవాలు శ్రీమఠంలో ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి. శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ధ్వజారోహనంతో ఈ ఉత ్సవాలను ప్రారంభించారు. ఈ ఉత ్సవాలలో భాగంగా ధ్వజారోహనంతో పాటు గోపూజ, అశ్వపూజ, ధాన్యపూజ, లక్ష్మిపూజ, శ్రీమఠం పరిపాలనా భవనాల పూజలు తదితర పూజలతో పీఠాధిపతి ఈ ఉత ్సవాలకు అంకురార్పణ చేశారు. ఈ ఉత ్సవాలు మొదటి రోజులో భాగంగా స్వామివారికి వేకువ జామునుండే సుప్రభాతసేవ, నిర్మల విసర్జనసేవ, రాయర పాదపూజ. అష్టోదకం, కనకాభిషేకం, పంచామృ తాభిషేకం, పల్లకిసేవ, ఊంజల్‌సేవ, మూలరావ ఖల పూజలు చేశారు. అదేవిధంగా ప్రార్థన ోత్స వం, ప్రభోత్స వం, ధాన్యోత ్సవం తదితర పూజలు నిర్వహించారు. ప్రవచనాలలో భాగంగా ప్రవచన మంటపంలో గంగావతి పట్టణానికి చెందిన విద్వాన్ గోరేబల్ వాగీషాచార్ చేసిన ప్రవచనాలు భక్తులను ఆకట్టుకున్నాయి. టిటిడి ఈఓ శ్యామలారావు పట్టువస్త్రాలు తీసుకొచ్చి స్వామివారికి ఽసమర్పించారు. పీఠాధిపతి పట్టువస్త్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి బృందావనానికి అలంకరించారు. ఈ ఉత్సవాల సందర్భంగా బెంగళూరు డిఐజిశ్రీమతి జయలక్ష్మి కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం స్వామివారిని చెక్క, వెండి, స్వర్ణ రథోత ్సవాలపై ఉంచి అశేష భక్తులమధ్య ఊరేగించారు. అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు:శ్రీ రాఘవేంద్రస్వా ్వమి 353వ సప్త రాత్రోత ్సవాలలో భాగంగా శ్రీమఠంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. బెంగళూరు పట్టణానికి చెందిన శ్రీమతి రూపశ్రీ చేసిన దాసవాణి కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అలాగే నెల్లూరుకు చెందిన విదూషి సిస్టర్ ్స చేసిన భరతనాట్యం అలరించింది. సిఐ పుల్లైం రామాంజులు, ఎస్ఐ గోపినాథ్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత, పండిత కేసరి రాజా ఎస్ గిరియచార్, ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్‌లు ఎస్‌కె శ్రీనివాసరావు, వెంకటేష్ జోషి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి, పిఆర్ఓ వ్యాసరాజా చారి, ద్వారపాలక అనంతస్వామి తదితరులు పాల్గొన్నారు.





## ప్రారంభానికి నోచుకోని సచివాలయం-I

- **రూ.40లక్షల నిధులు వృథా**
- **పశువుల దొడ్డిగా మారిన సచివాలయం-I**
- **పట్టించుకోని అధికారులు**

**ఆలూరు రూరల్, ఆగస్టు18, ప్రభాతవార్త:**



గత వైసీపీ ప్రభుత్వంలో గ్రామ, వార్డు సచివాలయాలను ఏర్పాటు చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు సకాలంలో అందించాలనే లక్ష్యంతో అప్పటి వైసీపీ ప్రభుత్వం ఒక్కొక్క సచివాయాలనికి రూ.40లక్షల నిధులు మంజూరు చేసింది. సచివాలయ భవనాలు నిర్మించినప్పటికి సిబ్బంది విధులు నిర్వహించకపోవడంతో సచివా లయం మరియు ఆర్బీకే సెంటర్ నిరూపయోగంగా మారాయి. వివరాల్లోకి వెళితే మండలంలోని సచివాలయం-1 రూ.40లక్షలతో నిర్మించారు. ఎన్నికల సమయంలో కోడ్ రావడంతో ప్రారంభానికి నోచుకోలేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం రావడంతో సచివాలయం, ఆర్బీకే కేంద్రాన్ని అధికారులుకాని, నాయకులుకాని పట్టించుకున్న పాపానపోలేదు. దీంతో సచివాలయం-1 సిబ్బంది అద్దె భవనంలో విధులు నిర్వహిస్తూ నెల నెల అద్దె చెల్లిస్తున్నారు. అయితే నూతనంగా నిర్మించిన ఆ భవనంలో మాత్రం అక్కడ ఉండే కాలనీవాసులు బట్టలు ఆరవేస్తుండడంతోపాటు పశువుల దొడ్డిగా మార్చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సచివాలయాన్ని, ఆర్బీకే కేంద్రాన్ని ప్రారంభించాలని సిబ్బంది కోరుతున్నారు.



## అన్నపై చెల్లెలు ప్రేమ పదిలం..
## రాఖీ బంధం..!

- **అపురూపం..అన్నా చెల్లెళ్ల అనుబంధం..**
- **ఆప్యాయతకు వేదిక..రక్షాబంధం..**
- **రాఖీలతో వెల్లువిరియనున్న ప్రేమానురాగాలు..**
- **సొంతింటికి తరలి వెళ్తున్న అక్కా చెల్లెళ్లు..**
- **నేడు రాఖీ పండుగ..**



**"సమాజంలో మానవతా విలువలు మంట గలుస్తున్న నేటి రోజుల్లో రాఖీ పౌర్ణమి వంటి పండుగలు జరుపుకోవాల్సిన అవసరంఎంతైనా ఉంది..సోదర సోదరీమణుల మద్య ఉండే అనుబంధానికి, ప్రేమానురాగాలకు అద్దం పట్టే పండుగ రాఖీ పండుగ కావడంతోమానవ సంబంధాల మెరుగుదలకు, విచక్షణకు ఈ పండుగ దోహదం చేస్తోంది.. రాఖీ పండుగను రక్తం పంచుకుని పుట్టిన సోదర సోదరీమణుల మధ్య జరుపుకోవాలని లేదు.. ఏ బంధుత్వం ఉన్నా లేకపోయినా సోదరుడు, సోదరి అన్న భావన ఉన్న ప్రతి ఒక్కరురక్షాబంధనాన్ని కట్టి వారి క్షేమాన్ని కోరుకోవచ్చు.. ఆత్మీయుల మధ్య అనుబంధాలు, ఐక్యమత్యానికి, పరస్పర సహకారానికి చిహ్నంగా రక్షాబంధనం నిలుస్తుంది"..**

2లో

**కోసిగి, ఆగస్టు 18, ప్రభాతవార్త**
సోదర బంధానికి ప్రతీక రాఖీ..అన్న చెల్లెల ప్రేమానురాగాలకు వీచిక.. ఇంటిల్లిపాది చేసుకునే ఆత్మీయ వేడుక.. మానవ సంబంధాల విలువలను పెంచే దీపిక.. రక్తసంబందాలు లేకున్నా మనకోసం అండగా నిలిచే ఆప్తులనే సమాజం అందిస్తుంది. అలాంటి వారికి రాఖీలుకట్టి సోదర భావాన్ని పెంపొందించుకునేందుకు రాఖీ పౌర్ణమే మంచి సందర్భం.. మానవీయ సంబంధాలను పటిష్టం చేస్తూ సోదరప్రేమకు ప్రతి రూపకంగా నిలిచే రక్షాబంధన్ సాంప్రదాయ బద్ధమైన మన విలువలను ఉట్టి పట్టేలా చేస్తోంది..ఉన్మాదతత్వం, విచక్షణంవంటి వెలికి చేష్టలు పెరిగిపోతూ మానవత విలువలు మంటగలుస్తున్నా ప్రస్తుత ఆధునిక యుగంలోనూ రాఖీ పౌర్ణమి తన విశిష్టతనుచాటిచెబుతూ సోదర ప్రేమ పటిష్టతకు దోహదపడుతుంది.. పవిత్ర శ్రావణమాస పౌర్ణమి వేళ వచ్చే ఈ పండుగకు ప్రజలు సిద్ధమవుతున్నారు.. దీంతో సోమవారం రోజు రాఖీ కట్టేందుకు ఆడపడుచులు పుట్టిళ ్లకు చేరుకుంటున్నారు..

**రాఖీ పండుగ ఎలా వచ్చిందంటే:**
పూర్వం దేవతలకు రాక్షసులకు సుదీర్ఘంగా 12 ఏళ్ల పాటు యుద్ధం కొనసాగింది..ఈయుదంలో ఓడిపోయిన దేవతల రాజు దేవేం ద్రుడు తన పరివారంతో కలసి అమరావతిలో తలదాచుకుంటాడు.. కాగా తన భర్త పరిస్థితినిస్స హాయతను చూసిన ఇంద్రాణి ఉపాయం ఆలోచించి రాక్షసరాజు అమరావతిని దిగ్భంధనం చేస్తున్నా డని తెలుసుకుని దేవేంద్రుడికి యుద్ ్ధం చేయాలని ఉత్సాహాన్ని కల్పించి ముందుకు పంపుతుంది.. అయితే అదే రోజేశ్రావణ పౌర్ణమి కావడంతో పార్వతీ పరమేశ్వరులను, లక్ష్మి నారాయణులను అత్యంత భక్తితో పూజించి రక్షను దేవేంద్రుడి చేతికిచేతికి కడుతుంది..

## బంగారు పుట్ట వెనుక.. శరవేగంగా నిర్మాణాలు..!

**- అటు వైపు చూడని ప్లానింగ్ అధికారులు..? - మర్మమేంటి మహాశయా..?**



**నంద్యాల, ఆగస్టు 19, ప్రభాతవార్తప్రతినిధి**
మున్సుపాల్టిలో ఇల్ల నిర్మాణాలు జరుగాలంటే పెద్ద తంతు ఉంటుంది అలాంటిది ఏదీ ఉండకూడదంటే ప్లానింగ్ అధికారులు అమ్యామ్యా సమర్పించుకుంటే ఇట్టే అనుమతులు నిమిషాలో వస్తాయానే అపఖ్యాతి మూట కట్టుకుంటున్నారు. గత నెలలో మున్సుపాల్ కౌన్సిల సమావేశాల్లో ఈ విసయాన్ని కౌన్సిల సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చినర అక్కడికి పోవడానాకి టైం ఉండదు. కాని వారికి ఇష్టం వచ్చినప్పుడు మాత్రమే కూల్చడానాకి సిద్దం అవుతారు. ఇటీవల రావూస కాలేజి వద్ద రాత్రి ఒంటిగంటకు ఒస్థలంలో ఒక హోటల్ ను పోలీసుల సహాయం తీసుకుని టౌన్ ప్లానింగ్ అదికారులు కూలా ్చరు. సరిగ్గా ఏడాది క్రితం ఏసిబి అదికారుల నంద్యాలలో మూడు రోజులు దాడు చేసి సుమారు 40నిర్మాణాలు అక్రమమని తేల్చినా వాటిపై నేటికి స్పందిస్తే ఒట్టే..! ఏసిబి అదాకారుల విజిలెన్సు అదికారులు దాడులు చేసిన చర్యలు లేక పోవడంతో లైట్ గా తీసుకుంటున్నారు. నంద్యాల మున్సుపాల్టిలో రెవెన్యు లీలలు అంతా ఇంతా కాదని తెలుస్తోంది ఖాళీ స్థలాల పన్నులు పేరు మార్పు కోసం ఎవరైనా ఫైల్స్ ఓ అదికారికి ఇస్తే కనిపించడం లేదని సమాదానం వస్తుందని కొందరు బాదితులు ఆరోపిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ లో అంతా గోప్యం గోప్యం లాటరీలో ఒకటికి పది అన్న చందంగా ప్రభుత్వం మారడంతో ఒకటికి పదింతలు లంచం పెంచినట్టు బాదితులు ఆరోపిస్తున్నారు. నంద్యాల మున్సుపాల్టిలో ఇప్పటికే అదికారుల నియంతృత్వ దోరణిలో కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించక పోవడముతో చిన్న పనులకు సైతము కాంట్రాక్టర్లు దూరమయ్యారు. ఈ నేపద్యములోనే ఫైలు ్స ముందుకు పోవడం లేదని టౌన్ ప్లానింగ్ అదికారులు చేస్తున్న డిమాండుకు కల్లు బైర్లు కమ్ముతున్నాయని ఎల్టిఐపిలు సైతము మున్సుపాల్టికి రావాలంటే బయపడుతున్నారు తిరుమలేశ నంద్యాల మున్సుపల్టిని నీవైనా కాపాడుతావాస్వామి?

**నంద్యాల మున్సుపాల్టిలో అనుమతి కంటే అనుమతులు లేని నిర్మాణాలే అదికం.. ఎన్ని కడుతున్నా ప్లానింగ్ అదికారులు మాత్రం అటు వైపు కన్నెతి కూడా చూడరనే అపవాదులు ఉన్నాయి.నిర్మాణాలు దాదాపు పూర్తి అయిన పిదప అక్కడకు చేరుకుని వారి పనులు వారు ముగించుకుని వస్తున్నారనే ఆరోపనులు వినపిస్తున్నాయి. అలాంటిదే బంగారు పుట్ట మీద నిర్మాణాలు జరుగుతున్నా అటు వైపు కన్నెత్తి చూస్తే వట్టే మరి.. వివరాల్లోకి వెల్లితే**

## మద్యం మత్తులో అన్నను హతమార్చిన.. తమ్ముడు

**వెలుగోడు, ఆగష్టు 18, ప్రభాతవార్తః**
మండల పరిధిలోని మోత్కూరు గ్రామంలో శనివారం రాత్రి తాగిన మైకంలో తన అన్ననే తమ్ముడు హత మార్చిన సంఘటన చోటుచేసుకుంది. ఆదివారం మృతుడి తల్లి బాల నాగమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ విష్ణు నారాయణ కేసు నమోదుచేసుకొని విచారణ చేపట్టారు. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మృతి చెందిన పసుపుల మల్లికార్జునకు మొదటి భార్య చనిపోవడంతో రెండవ పెళ్లి చేసుకున్నా దన్నారు. వీరికి ఒక కూతురు ఉందన్నారు. మృతుడు కూలిపనిచేసుకొని జీవనం సాగించేవాడన్నారు. పసుపుల మల్లికార్జున తన తమ్ముడు పసుపుల శ్రీనివాసులు ఎప్పుడు తగాదపడేవారు అన్నారు. ఎప్పటి మాదిరిగానే శనివారం రాత్రి తగదా పద్దారన్నారు. ఈ తగాదాలో మాట మాట పెరిగి తమ్ముడు పుసుపుల శ్రీనివాసులు కోపోద్రిక్తుడై తాగిన మైకంలో పసుపుల మల్లికార్జునపై చేయి చేసుకొని ఇంట్లోని రోకలి బండ తీసుకొని కొట్టడం జరిగిందన్నారు. ఈదాడిలో పసుపుల మల్లికార్జున అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. ఇదిఇలా ఉండగా పసుపుల శ్రీనివాసులకు కూడ మొదటి భార్య లేద న్నారు. నిందితుడు శ్రీనివాసులు కూడ రెండవ పెళ్లి చేసు కున్నారని నిందితునిపై కేసు నమోదు చేసి నిందితుని కోసం గాలిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. పసుపుల మల్లికార్జున మృతదేహాన్ని పోస్టుమార్టంకు పంపినట్లు తెలిపారు.



## తేళ్ల పండుగను చూసొద్దాం.. రండి..!

**- నేడు కొండల రాయుడు స్వామికి తేళ్లతో పూజలు**



**కోడుమూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త ః**
శ్రావణ మాసోత్స వాలల్లో భాగంగా మూడవ సోమవారం వచ్చిందంటే అందరికీ గుర్తుకు వచ్చేది కోడుమూరులో జరిగే తేళ్ల పండుగనే అని చెప్పాలి. ఈ పండుగ కోడుమూరులో ప్రజలతో పాటు చుట్టు పక్కల గ్రామాల నుంచి భారీగా తరలి వచ్చి ఇక్కడ సాంప్రదాయంగా వస్తున్న తేళ్లతో ఇక్కడ కొండపైన వెలసిన శ్రీ కొండల రాయుడుకు పూజలు గావించడం అనవాయితీగా వస్తున్న విషయం తెలిసిందే. ఈ కొండపైన రాళ్ల కింద ఉన్న తేళ్లను పట్టుకొని వచ్చి ఆలయంలో స్వామి విగ్రహంపై ఉంచి పూజలు గావిస్తే కోరిన కోర్కెలు ఫలిస్తాయని ఇక్కడి వారి అపారమైన నమ్మకం ఏర్పడింది. అందుకే ప్రతి ఏటా ఇక్కడ జరిగే తేళ్ల పండుగకు భక్తులు విశేషంగా తరలి వచ్చి తేళ్లను పట్టుకొని వచ్చి దేవుని సన్నిధిలో ఉంచి పూజలు చేస్తున్నారు. విశేషమేమంటే ఇక్కడ పట్టుకునే తేళ్లు కుట్టవు .. అదే ఇక్కడ దేవుని మహిమగా మారింది. అందుకే ఇక్కడ వారంతా భక్తితో కొలువడంతో ఇక్కడికి వచ్చి దేవుని దర్శించుకుంటారు. వాటిని పట్టుకునేందుకు పోటీ పడుతూ తేళ్లను చేతిపైనే పెట్టుకొని ఆలయం సన్నిధికి



తీసుకువచ్చి పూజలు గావిస్తారు. ఈ తేళ్లను చిన్నారుల కంటే పెద్దల సైతం తేళ్లను పట్టుకునేందుకు పోటీ పడడం ఇక్కడ ఆచారంగా మారింది. ఈ ఉత్స వాలను ప్రతి ఏటా ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటి చైర్మన్ రామమనోహర్‌రెడ్డి అన్ని ఏర్పాట్లను సర్వం సిద్దం చేశారు. ఆలయం దగ్గర భక్తులకు అవసరమైన తాగు నీటి వసతులను ఏర్పాటు చేయించారు. ఏది ఎమైన ఇక్కడ కొండపైన వెలసిన శ్రీ కొండల రాయుడు ఆలయ సన్నిధిపై జరిగే తేళ్ల పండుగ ఉత్స వాలను ఇక్కడ వారంతా భక్తి శ్రద్దలతో జరుపుకోవడంతో రాబోయే రోజుల్లో ఈ ఆలయం ప్రతిష్టను చాటుకుంటుందని ఇక్కడి వారి నమ్మకం.

## కాటసాని అనుచరుల కబ్జా భూములను పేదలకు పంచిపెడతా..



**నంద్యాల, ఆగస్టు 18, ప్రభాతవార్తప్రతినిధి**
పాణ్యము మాజీ యంయల్ఎ కాటసాని రాంభూపాల్‌రెడ్డి అనుచరులు కబ్జా చేసిన పేదల భూములకు విముక్తి కల్పించి వాటిని పేదలకు పంచి పెడతాని యంపి బైరెడ్డి శబరి అన్నారు. ఆదివారము కల్లూరు మండలంలోని జగన్నాదగట్టు వద్ద పేదల భూమునలు కొందరు మాజీ యంయల్ కాటసాని అనుచరులు కబ్జా చేస రక్షణ గోడలు ఏర్పాటు చేసుకున్నారని నంద్యాల యంపిని పేదలు అశ్రయించడముతో అమె వాటిని పరిశీలించారు. ఈ సందర్భముగా అమె మాట్లాడుతూ వైపిసి మాజీ యంయల్ కాటసాని అనుచరులు కల్లూరు మండలంలోని జగన్నాద గట్టు ప్రాంతంలో పోలీసులు, రెవున్యు అదికారులను అడ్డ పెట్టుకుని దేవాలయ భూములు, వాగు పోరంబోకు, చెరువు పోరంబోకుభూములను కబ్జా చేశారని చెప్పారు. అ భూములను గతంలో తెలుగు దేశం ప్రభుత్వం హాయంలో పేదలకు సీలింగ్ యాక్టు ప్రకారము డికెట్ పట్టాలుగా పంచి పెట్టిందని చెప్పారు అయితే వైసిపి ప్రభుత్వ హాయాంలో నాటి యంయల్ఎ కాటసాని అనుచరులు వాటిని అక్రమించి భూములకు రక్షణగా చుట్టూ కంచె వేశారని చెప్పారు. నిరుపేదలకు తెలుగు దేశం ప్రభుత్వం పోరంబోకు భూములను ఇస్తే వాటిని అక్రమించడమ ఎంత వరకు న్యాయమని అన్నారు. అందుకే టిడిపి ప్రభుత్వం నాడు నేడు పేదలకు అండగా నిలుస్తున్నదని చెప్పారు. ఈ భూముల విషయాన్ని ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు దృష్టికి తీసుకుని వెల్లి బాదితుకలు న్యాయం చేసి వారికి అండగా నిలుస్తానని చెప్పారు.

# అభాగ్యుల సేవలో తరించిన మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

**- అమ్మనాన్న ఆశ్రమానికి తన వంతు సహాయ సహకారాలు**

**- తమ తల్లిదండ్రులైె బీసీ గుర్రెడ్డి బీసీ లక్ష్మమ్మల జ్ఞాపకార్థం అనేక సేవ కార్యక్రమాల నిర్వహణ**

**- అనాధల మధ్య భోజనం చేసిన బీసీ రాజారెడ్డి**



**బనగానపల్లెరూరల్, ఆగస్టు18, ప్రభాతవార్త:** తమ తల్లిదండ్రులైన కీ.శే.బీసీ గుర్రెడ్డి, బీసీ లక్ష్మమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి గత 25 సంవత్సరాల నుండి అనాధలను, అభాగ్యులను, అంధులకు చేయూతనిస్తూ ఎన్నో సేవ కార్యక్రమాలను చేపడుతున్నారు. అదే విధంగా తన సొంత నిధులు వెచ్చించి వాహన చోదకులకు, పాదచారులకు మినరల్ వాటర్ ప్లాంట్లను కూడా నిర్మించారు. ఇందులో భాగంగానే ఆదివారం తెలంగాణ రాష్ట్రంలోని యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ గ్రామంలోని అమ్మనాన్న ఆశ్రమాన్ని బీసీ రాజారెడ్డి సందర్శించారు. అందులో ఉన్న అనాధలను బీసీ రాజారెడ్డి పరిశీలించారు. అమ్మనాన్న లేని అనాధలు చినిగిన బట్టలతో రోడ్ల పై రోగులుగా ఉన్న వారిని గుర్తించి అక్కున చేర్చుకుని అమ్మనాన్న ఆశ్రమంలో నీడనిచ్చి కడుపు నింపుతున్న అమ్మనాన్న ఆశ్రమ నిర్వాహకులను బీసీ రాజారెడ్డి అభినందించి వారి పనితీరు పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆశ్రమ నిర్వాహకులు గట్టు శంకర్ సేవలు చిరస్మరణీయమని బీసీ రాజారెడ్డి కొనియాడారు. ఈ అమ్మనాన్న ఆశ్రమానికి బీసీ రాజారెడ్డి ఇప్పటికే రెండు దఫాలుగా వంద బస్తాల నంద్యాల మసూరి సన్నబియ్యన్ని అనాధల ఆకలి తీర్చేందుకు అక్కడికి పంపించడం జరిగింది. నేడు మూడవ దఫా వంద బస్తాలను ఇచ్చే క్రమంలో ఆయనే స్వయంగా ఆశ్రమాన్ని సందర్శించి అక్కడ ఉన్న అనాధలను, అభాగ్యులను కలిసి వారితో మాట్లాడారు. అదే విధంగా వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. అనంతరం అనాధల మధ్య బీసీ రాజారెడ్డి భోజనంచేసి తన ఉదార స్వభాన్ని చాటుకున్నారు. ఇలాంటి అనాధలను గుర్తించి ఆశ్రమంలో నీడనిచ్చిన గట్టు శంకర్‌ను బీసీ రాజారెడ్డి అభినందించారు. భవిష్యత్తులో అనాధ ఆశ్రమానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని బీసీ రాజారెడ్డి భరోసా కల్పించారు. తదనంతరం సోమనాథ స్వామిని బీసీ రాజారెడ్డి దర్శించుకుని తమ కుటుంబ సభ్యుల పేరు మీద అర్చన నిర్వహించారు.

## మద్దికెర బస్టాండ్ ఆవరణలో వృద్ధురాలు మృతి



**మద్దికెర, ఆగస్టు 18, ప్రభాతవార్త** మండల కేంద్రమైన మద్దికెరలో ఆర్టీసి బస్టాండ్ ఆవరణలో ఓ వృద్ధురాలు(70) మృతిచెందింది. ఈమె గత కొన్ని నెలలుగా బస్టాండ్‌లో నివాసం ఉంటూ అన్నం కోసం తాపత్రయపడేది. కొన్ని నెలలుగా ఇక్కడ ఉన్నప్పటికీ వృద్ధురాలు వద్ద ఎలాంటి ఆధారాలు లభ్యం కాలేదని స్థానిక ఎస్ఐ రమేష్ బాబు, సర్పంచ్ బండారు సుహాసిని తెలిపారు. ఈ అనాధ శవానికి పంచాయతీ సిబ్బంది అన్నీ తామై అంత్యక్రియలు నిర్వహించారు.

## విశాఖలో జరిగే జాతీయ సమితి సమ్మేళనాలను జయప్రదం చేయండి



**పత్తికొండ, ఆగస్టు 18, ప్రభాతవార్త :** సెప్టెంబరు 1,2,3వ తేదీల్లో విశాఖలో జరిగే ఏఐటియుసి జాతీయ సమితి సమ్మేళనాలను జయప్రదం చేయాలని ఏఐటియుసి తాలుక కార్యదర్శి రంగన్న, సిపిఐ మండల కార్యదర్శి రాజాసాహెబ్, ఏఐటియుసి తాలుక అధ్యక్షులు నెట్టికంటయ్యలు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక కార్యాలయంలో గోడపత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు దేశసంపదను అప్పజెబుతున్నారని విమర్శించారు. ఈ ఏఐటియుసి జాతీయ సమితి సమావేశంలో దేశవ్యాప్త కార్మిక సమస్యలను చర్చించి భవిష్యత్తు కార్యచరణ రూపొందిచడం జరుగుతుందన్నారు. ఉద్యోగులు, కార్మికులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కారన్న, ఏఐటియుసి తాలుక సమితి డ్యూటీ కార్యదర్శి గుండు భాష, తాలుక సమితి గౌరవ అధ్యక్షులు మాదన్న, హమాలీ సంఘం అధ్యక్షుడు బోయ పులికొండ, రామాంజనేయులు, రంగస్వామి, రాముడు, ఎంజి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నపై చెల్లెలు ప్రేమ పదిలం.. రాఖీ బంధం..!

(మొదటి పేజీ తరువాయి ) :

ఇక దేవతలందరూ కూడా ఆ రక్షలను ఇంద్రుడి చేతికి కట్టి యుద్ధానికి పంపిస్తారు.. అలా వెళ్లిన ఇంద్రుడుయుద్ధంలో రాక్షసులను ఓడించి తిరిగి త్రిలోకాధిపత్యాన్ని సంపాదిస్తాడు.. ఆ విధంగా ప్రారంభమైంది రక్షాబంధనం.. అప్పటి నుండి ఇప్పటి వరకు రాఖీ పండుగ ప్రతి ఒక్కరు జరుపుకునే పండుగగా మారిందని పురాణాలు చెబుతున్నాయి..

**ద్రౌపది-శ్రీకృష్ణుని బంధం:** ఇతిహాసాల ప్రకారం చూస్తే ద్రౌపతి, శ్రీకృష్ణులు అన్నా చెల్లెల అనుబంధం..అత్యంత గొప్ప అనుబంధంగా కనిపిస్తుంది..శ్రీకృష్ణుడు శిశుపాలుడిని శిక్షించే క్రమంలో సుదర్శన చక్రాన్ని ప్రయోగించిన సమయంలో కృష్ణుడి చూపుడు వేలుకు గాయం అవుతుంది..దీనిని గమనించిన ద్రౌపతి తన పట్టు చీర కొంగును చింపి కృష్ణుడి చేతికి కట్టు కట్టిందట.. అప్పుడు కృష్ణుడు ఎల్లావేళల అండగాఉంటానని ద్రౌపతికి హామి ఇచ్చారు.. ఈ నేపథ్యంలో కౌరవ సభలో ద్రౌపతికి పరాభవం జరుగుతున్న సమయంలో దుశ్శాసనుడుదురాగతం నుండి ఆమెను కాపాడారని పురాణాలు చెబుతున్నాయి..

అలెగ్జాండర్ భార్య-పురుషోత్తముడి కథ: చరిత్ర పుటల్లో అలెగ్జాండర్ ప్రపంచ విజేత నిలువాలనే దేశ, దేశాలను జయిస్తూ భారతదేశానికి వచ్చాడు.. అయితే అలెగ్జాండర్ ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన యువరాణి రోక్సాను వివాహం చేసుకుంటాడు..

అయితే ఈమె భారతదేశంలోని పురుషోత్తముడి వీర పరాక్రమాలను విని భయాందోళన చెంది తక్షశిల రాజైన పురుషోత్తముడిని తన సొంత సోదరుడిగా భావించి రాఖీ కడుతుంది.. యుద్ధంలోతన భర్త అలెగ్జాండర్‌ను చంపవద్దని కోరుతుంది..ఈ నేపథ్యంలో క్రీ.పూ 326లో భారతదేశంలోని జీలం, చీనాబ్ నదుల మధ్య ఉన్న రాజ్యాలను జయించాలని అలెగ్జాండర్ యుద్ధంప్రకటిస్తాడు..దీంతో పురుషోత్తముడి శత్రు రాజు అంబి, అలెగ్జాండర్‌లను యుద్ధానికి ఆహ్వానిస్తాడు.. ఈ యుద్ధంలో పురుషోత్తముడు గెలిచినా అలెగ్జాండర్‌ను చంపకుండా అతని భార్యకుఇచ్చిన మాట ప్రకారం విడిచిపెడుతాడు.. అదీ రాఖీతో ఉన్న అనుబంధాన్ని తెలియజేస్తోంది..

సాంప్రదాయక వేడుక: రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని అక్కా చెల్లెల్లు రాఖీని దేవుని ముందు ఉంచి పూజలు నిర్వహిస్తారు.. తనకు అన్నివిధాలుగా రక్షణగా నిలువాలని కోరుకుంటూ రాఖీని సోదరుడికి కట్టి నుదుట సింధూరం దిద్దుతారు.. ఇదంతా సాంస్కృతి, సాంప్రాయాల గొప్పదనంగా చెబుతారు..రాఖీ పౌర్ణమి రోజ మహిళలు వారి సోదరుల ఇంటికి వెళ్తారు.. ముందుగా తమ సోదరుడికి కుంకుమ బొట్టు పెట్టాలి.. అలాగే కొందరు గంధం పెట్టిన తరువాత కుంకుమ కూడా పెట్టవచ్చు.. కుంకుమ బొట్టు పెట్టిన తర్వాత తలపై అక్షింతలు వేయడంఆనవాయితీ.. రాఖీ కట్టే ముందు సోదరుడు చల్లాగా ఉండాలని కోరుకోవాలి.. అనంతరం సోదరుడిని ఆశీర్వదిస్తూ అక్షింతలు వేయాలి..రాఖీ కట్టిన తరువాత సోదరీ హారతి ఇస్తారు.. తదనాంతరం ఒకరినొకరు మిఠాయిలు తినిపించుకుంటారు.."యేనబద్ధో బలీరాజా దానవేంద్రో మహాబల: తేనత్వామభిబదా ్నమి రక్షే మాచల మాచన".. అనే మంత్రం జపిస్తూ సోదరునికి రక్ష కట్టేందుకు సోదరీమణులు సిద్ధమయ్యారు..

## నేటి సమాజంలో హిందూ సంఘటన అత్యావశ్యకం




**కర్నూలు విద్య, ఆగష్టు 18, ప్రభాతవార్తః**

1964 సంవత్సరంలో పవిత్ర శ్రీకృష్ణ జన్మాష్టమి రోజున ముంబైలోని సాందీపని ఆశ్రమంలో రాష్ట్రీయ స్వయం సేవక సంఘ రెండవ ప్రసంగచాలక్ శ్రీ గురూజీ గోల్డ్కర్ అధ్వర్యంలో చిన్మయానందస్వామి అప్పటి కేంద్రమంత్రి కెఏ మున్షిజి, మైసూర్ మహారాజా చామరాజ వడయార్, ఆప్టే ఆధ్వర్యంలో ఏర్పడిన విశ్వహిందూ పరిషత్ దిన దిన ప్రవర్తమానమై సుమారు 125 దేశాల్లో తన కార్యాన్ని విస్తరించింది. దేశంలో సుమారు 60 లక్షల మంది కార్యకర్తలు విశ్వహిందూ పరిషత్ పనిచేస్తున్నారు. సంస్థ కోసం తమ పూర్తి జీవితాన్నే ఇచ్చేసిన పూర్తి సమయ కార్యకర్తలు సుమారు 7 వేల మంది విశ్వహిందూ పరిషత్‌లో పనిచేస్తున్నారు. ఈసందర్భంలో హిందూ సంఘటన హిందువులలో ఐక్యత అత్యావశ్యకమని విశ్వహిందూ పరిషత్ శ్రీ అభయాంజనేయస్వామి ప్రకందలోని శ్రీ శ్రీనివాస కళ్యాణ మండపం, కృష్ణానగర్‌లో జరిగిన హిందూ ఆత్మీయ సమ్మేళనంలో విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్ర ఉపాధ్యక్షులు మాళిగి వ్యాసరాజ్ అన్నారు. కర్నూలు జిల్లా అధ్యక్షులు టిసి మద్దిలేటి మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ ఒక్కటే హిందూవుల సమస్యలపై పోరాడుతుందని ప్రతిఒక హిందూవు విశ్వహిందూ పరిషత్ కార్యకర్తగా మారి దేశం కోసం, ధర్మం కోసం పనిచేయాలని పిలుపునిచా ్చరు. ప్రఖండ అధ్యక్షులు సర్వేష్ బాబు మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ దాదాపు 16 విభాగాలు పనిచేస్తున్నాయని అన్ని వయసుల పురుషులు, స్త్రీలకు అయా విభాగాల్లో దేశం కోసం, ధర్మం కోసం పనిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా సేవా ప్రముఖ్ తుంగా రమేష్, జిల్లా కార్యదర్శి మాళిగి భానుప్రకాష్, బజరంగ్ దళ్ సంయోజక్ సాయిరామ్ జిల్లా మాతృశక్తి కన్వీనర్ పావని, దుర్గా వాహిని కన్వీనర్ లక్ష్మీ, కో కన్వీనర్ రాజేశ్వరీ, ప్రఖండ కార్యదర్శి జంపాల నవీన్, సహాకార్యదర్శి రాంబాబు, బజరంగ్‌దళ్ కన్వీనర్ తేజ, గోరక్షాప్రముఖ్ అభిషేక్, బజరంగ్ దళ్ విద్యార్థి లోకేష్, గుజరాతీ శ్రీనివాసులు, అనేక మంది హిందూ బంధువులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా బంజార సేవ సంఘం ఆధ్వర్యంలో డిఎస్పీకి అభినందనలు




**ఆత్మకూరు, ఆగష్టు18, ప్రభాతవార్త:**

నూతనంగా డిఎస్పీగా పదవి బాధ్యతలు చేపట్టిన రామాంజి నాయక్‌కు ఆల్ ఇండియా బంజార సేవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని డిఎస్పీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి పూలపుష్పం శాలువలతో ఆ సంఘం నాయకులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా బంజార సేవ సంఘం నాయకులు జిల్లా సలహదారులు బాలు నాయక్, జిల్లా ఉపాధ్యాక్షులు దశావత్ రాంబాలాజి నాయక్, మండల అధ్యక్షులు నాగస్వామి నాయక్, మండల ఉపాధ్యాక్షులు జే.రమేష్ నాయక్, ఆర్గనైజింగ్ సెక్రటరి మల్లికార్జున నాయక్‌లు మాట్లాడుతూ పోలీసుశాఖలో ఉన్నత ఉదో ్యగాలు పొంది అరుదైన గౌరవంను సంపాదించుకోని నేడు ఉన్నత స్థాయి అధికారిగా పేరు ప్రఖ్యాతాలు సంపాదించుకోని సమాజంలో జరిగే అవినీతి ఆసాంఘిక శక్తులను అరికట్టే విదంగా డిఎస్పీ విధులు నిర్వహించడం హర్శించదగ్గ విషయమని అన్నారు. ఆల్ ఇండియా బంజార సేవ సంఘం ఆధ్వర్యంలో తాండలకు సంబందించిన సమస్యలు ఏమైన ఉంటే సమరస్యంగా పరిష్కరించే విదంగా పోలీసుశాఖ పనిచేస్తుందని డిఎస్పీ ఆ సంఘం నాయకులకు హామీ ఇచ్చారు.

## జూనియర్ వైద్యురాలిని అత్యాచారం,హత్య చేసిన నింధితులను కఠినంగా శిక్షించాలి

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి అమానుల్లా**



**హొళగుంద, ఆగస్టు 18, ప్రభాతవార్త :** కోల్‌కతాలో ఆర్‌జి కర్ మెడికల్ కాలేజ్, ఆసుపత్రిలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ జూనియర్ వైద్యురాలు మౌనిత దేబానాథ్‌ను అత్యాచారం, హత్య చేసిన నింధితులను కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి అమానుల్లా అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అమానుల్లా మాట్లాడుతూ మహిళలపై రోజురోజుకి దాడులు అధికమయ్యాయన్నారు. భారతదేశంలో మహిళలకు రక్షణ లేకుండ పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దిశ, నిర్భయ, ఫోక్స్ ఇలా ఎన్ని చట్టాలు ఉన్నా ప్రయోజనం లేకుండ పోయిందన్నారు. తల్లి జన్మనిస్తే డాక్టర్లు పునర్జన్మనిస్తారని అటువంటి డాక్టర్‌పై అత్యాచారం, హత్య జరగడం చాలా భాదాకరమన్నారు. తక్షణమే సెంట్రల్ ప్రొటెక్షన్ అమలు చేయాలన్నారు. డాక్టర్లకే రక్షణ లేకపోవడం దురదృష్టకరమన్నారు. డాక్టర్‌గా ఆమెకు న్యాయం జరగాలంటే నింధితులను కఠినంగా శిక్షించాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండ చూడాల్సిన భాద్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. అలాగే విద్యార్థిని కుటుంబాన్ని ఆ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.

## మెడికో విద్యార్థి అత్యాచార,హత్య ఘటనపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ చేయించాలి



**హొళగుంద, ఆగస్టు 18, ప్రభాతవార్త**

కోల్‌కతా మెడికో విద్యార్థి అత్యాచార, హత్య ఘటనపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ చేయించాలని షఫీవుల్లా, ఈసా, కుమారి, వెంకటేష్, గిరి, మరిమల్ల, ఉమర్, లక్ష్మన్న, పులి, మర్రిస్వామి, శేఖర్, యూసుఫ్, నజీర్‌లు డిమాండ్ చేశారు. ఆదివారం హొళగుందలో స్థానిక బస్టాండ్‌లో జూనియర్ వైద్యురాలికి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం అర్ధరాత్రి వరకు విధులు నిర్వర్తించి విశ్రాంతి తీసుకుందామని సెమినార్ హాల్‌కి వచ్చిన యువతిపై దారుణంగా అత్యాచారం జరిగిందన్నారు. శరీరం, ప్రైవేటు బాగాలపై గాయాలై రక్తస్రావం జరిగినట్లు పోస్టుమార్టంలో వెల్లడైందని ఇది చాలా దారుణమన్నారు. ఈ ఘటనకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా వైద్య విద్యార్థులు, వైద్యులు విధులను బహిష్కరించి పెద్దఎత్తున ఆందోళనలు చేపడుతున్నారన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం దుండగులను శిక్షించాలని లేనిపక్షంలో ఆందోళనలు చేపడుతున్నారన్నారు. తక్షణమే ఈ హత్యాచార ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని ఇలాంటి ఘోరాలు పునరావృతం కాకుండ మహిళల భద్రతకై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్ట చర్యలు చేపట్టాలని, మహిళలపై హింసను ప్రేరేపించే మద్యం, మత్తు పదార్థాలు బహిష్కరించాలని డిమాండ్ చేశారు.

## నేరప్రవృత్తి మానుకోకపోతే చర్యలు తప్పవు

**-వెల్దుర్తి ఎస్సై అశోక్**

**-మట్కాబీటర్లు, రౌడీషీటర్లకు కౌన్సెలింగ్...**



**వెల్దుర్తి, ఆగస్టు18, ప్రభాతవార్త :** నేరప్రవృత్తి మానుకోకపోతే కఠినచర్యలు తప్పవని వెల్దుర్తి ఎస్సై అశోక్ హెచ్చరించారు. మండలంలోని మట్కాబీటర్లు, రౌడీషీటర్లను ఆదివారం పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. కర్నూలు జిల్లా ఎస్పీ బింధుమాధవ్ ఆదేశాల మేరకు ఈ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నామన్నారు. ఎవరైనా సరే అసాంఘిక కార్యకలాపాల జోలికి వెళ్తే తమదైన శైలిలో కౌన్సెలింగ్ ఉంటుందన్నారు. వారు ప్రస్తుతం జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఎస్సై ఆరా తీశారు. గ్రామాల్లో గొడవలు సృష్టిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణే పోలీస్ ధ్యేయమన్నారు. ఇకనైనా పద్ధతి మార్చుకోవాలని హెచ్చరికలు జారీ చేశారు.

**-ట్రాఫిక్ నియంత్రణపై దుకాణదారులకు అవగాహన...**

వెల్దుర్తి పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణపై ఎస్సై అశోక్ సిబ్బందితో కలిసి పోలీస్‌స్టేషన్ మొదలుకొని పాతబస్టాండ్, రామళ్లకోట రోడ్డు, కర్నూలు రోడ్డులో రోడ్డుకిరువైపులా ఉన్న దుకాణదారులతో మాట్లాడారు. మీ దుకాణాల ముందు బైక్‌లు, ఇతర వాహనాలను ఉంచడం చేయరాదన్నారు. మీ బైక్‌లను మీ హద్దులో ఉంచుకోవాలన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకుండా ఉండాలని సూచించారు. మీ దుకాణాలకు వచ్చే వస్తువులను ఉదయం లేదా సాయంకాలం(త్వరగా) ఎగుమతి, దిగుమతి చేసుకొని పంపించి వేయాలన్నారు. ఆటోడ్రైవర్లు ఎక్కడపడితే అక్కడ ఆటోలను ఆపి వెళ్లకూడదన్నారు. మీ ఆటోస్టాండ్‌లో పెట్టుకోవాలన్నారు. ప్రయాణికులు ఎక్కే సమయంలో మాత్రమే ఆటోలను రోడ్డుపైకి తీసుకొని వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బీడీఎస్‌ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఆదోనిలీగల్, ఆగస్టు18, ప్రభాతవార్త;** రెండు తెలుగు రాష్ట్రాల్లో బీడీఎసెఫ్ విద్యార్థి సంఘం ఏర్పాటు చేసి దాదాపు 25 సంవత్సరాలు కావడంతో రాష్ట్ర కన్వీనర్ పగడాల రమేష్ స్థానిక ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆవరణలో బీడీఎస్‌ఎఫ్ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులతో తాము ఎదుర్కొంటున్న సమస్యలను సుధీర్ఘంగా వివరించారు. కామ్రేడ్ మారోజు వీరన్న ఆశయ స్ఫూర్తితో రానున్న కాలంలో విద్యారంగ సమస్యలపై పోరాటం చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతన జాతీయ విద్యావిధానంతో పూర్తిస్థాయిలో విద్యని కాషాయీకరణం చేయడానికి పూనుకుందని, ఆది భావిభవిష్యత్ తరాలకు పెను ప్రమాదంగా పెరిగే అవకాశం ఉందని తెలియజేశారు. ఇకనైనా తాము తీసుకున్న నిర్ణయాలు ఉపసంహరించుకోవాలన్నారు. విద్యను వ్యాపారం చేస్తూ బైజూస్ సంస్థ లాంటి వాటికి గత ప్రభుత్వం వత్తాసు పలికిందని తెలియజేశారు. శాస్త్రీయ సాంకేతిక విద్యాసాధనకై బీడీఎస్ ఎఫ్ దేశవ్యాప్తంగా పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. విద్యా విలీన ప్రక్రియని వెనక్కి తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామన్నారు. బీడీఎస్‌ఎఫ్ నగర నాయకులు పవన్, యుగందర్, సాయి, మధు, పవన్, సూరి, శ్రావణ్, వీరేష్, సురేష్ పాల్గొన్నారు.

## డిఎస్పీ రామాంజి నాయక్‌ను మార్యదపూర్వకంగా కలసిన టిడిపి మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి



**ఆత్మకూరు, ఆగష్టు18, ప్రభాతవార్త:** పోలీసు సబ్ డివిజన్ పరిధిలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్‌ను ఆదివారం టిడిపి మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి, క్లస్టర్ టిడిపి సీనియర్ యువ నాయకులు సొంపల్లి వెంకట్రావు, మాజీ మండల కోఆప్షన్ సభ్యులు నూర్ మహ్మద్(బాబు), మదు ఆచారి పూలపుష్పంతో గౌరవ ప్రదంగా కలిశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీసులు తమ సేవలను అన్ని విదాలుగా ఉపయోగించాలని గుర్తు చేశారు. శాంతి భద్రతాలకు విఘాతం కలిగిస్తే తమ విధి నిర్వహణలో ముందుకు వెళ్లాలని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో చిన్న చిన్న తగదాలతో పోలీసు స్టేషన్‌లను ఆశ్రయిస్తున్న ప్రజలకు కౌన్సిలింగ్ ఇవ్వాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని గుర్తు చేశారు. ప్రస్తుతం జరుగుతున్న ఆసాంఘిక శక్తులపై ప్రత్యేక దృష్టి సారించి శాంతి భద్రతాలపై ముందుకు వెళ్లాలని అన్నారు. ఏవైన ప్రజా సమస్యలు ఉంటే పోలీసుల దగ్గరకు తీసుకోని వస్తే ఆ సమస్యలు పరిష్కరించే విదంగా పోలీసుల సేవలు అందిస్తామని డిఎస్పీ రామాంజి నాయక్ టిడికి నాయకులకు హామీ ఇచ్చారు.

## 26న దేవరగట్టులో టెంకాయల వేలంపాటలు

**ఆలూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త**

రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన ఆలూరు నియోజకవర్గంలోని హొళగుంద మండలంలోని నెరణికి, నెరణికి తాండ, కొత్తపేట గ్రామాల మద్యన ఎత్తైన కొండల్లో వెలసిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామి టెంకాయల వేలంపాటలు ఈ నెల 25వ తేదీన జరుగనున్నట్లు నెరణికి, నెరణికి తాండ, కొత్తపేట గ్రామాల భక్తులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలూరు తెదేపా ఇంచార్జ వీరభద్రగౌడ్ ఆదేశాల మేరకు టెంకాయల వేలంపాటలు జరుగుతాయన్నారు. దేవరగట్టు చుట్టుపక్కల ఉన్న గ్రామాల భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనాలని వారు కోరారు.

## వెల్దుర్తి ఎస్సైను సన్మానించిన నాయిబ్రహ్మణ సంఘం నాయకులు



**వెల్దుర్తి, ఆగస్టు18, ప్రభాతవార్త :** పోలీస్ అధికారుల బదిలీల్లో భాగంగా వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌కు ఇటీవల వచ్చిన నూతన ఎస్సై అశోక్‌ను ఆదివారం పత్తికొండ నియోజకవర్గ తెదేపా నాయిబ్రహ్మణ సంఘం నాయకులు వేముగడ్డ లక్ష్మీనాథ్, గోపాల్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. వారు మరికొందరితో కలిసి ఎస్సైకు పూలమాల వేసి పరిచయం చేసుకున్నారు. అనంతరం శాలువ కప్పి సన్మానం చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు తమ వంతు సహాకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాతబస్టాండ్ పరిసర ప్రాంతాల దుకాణదారులు పూలఖాజా, నరేష్, రామక్రిష్ణ, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ వీరభద్రేశ్వర స్వామి నందికోలు ఉత్సవం

**హొళగుంద, ఆగస్టు 18, ప్రభాతవార్త**



మండల పరిధిలోని చిన్నహ్యాట గ్రామ పంచాయతీలో ఉన్న పెద్దహ్యాట గ్రామంలో వెలసిన శ్రీ వీరభద్రేశ్వర స్వామి నందికోలు ఉత్సవం నేడు సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు పురోహితులు రాచయ్య స్వామి, గ్రామ పెద్దలు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం నుండే శ్రీ వీరభద్రేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహిస్తారన్నారు. సోమవారం ఉదయం 5గంటలకు గంగిపూజ, రుద్రాభిషేకం, శ్రీ వీరభద్రేశ్వర వీర కాశీ, వచనములు తదతర పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారన్నారు. గత 20ఏళ్ల నుండి శ్రావణమాసంలో మూడవ సోమవారం గ్రామంలో ఈ కార్యక్రమం జరగడం ఆనవాయితీగా వస్తుందని గ్రామపెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని గ్రామస్తులు కోరారు.

## సామరస్యంగా సమస్యల పరిష్కారానికి కృషి

**-డిఎస్పీ రామాంజి నాయక్**



**కొత్తపల్లి, ఆగష్టు 18, ప్రభాతవార్తః** మండల పరిధిలోని గోకవరం గ్రామంలోని ఎస్సీకాలనీలో నెలకొన్న స్థల వివాదంపై ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ విచారణ చేపట్టారు. వివాదస్పద స్థలాన్ని ఆయన ఆదివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన సామేష్, ఎస్సీ కాలనీ వాలసులకు ఇంటి దగ్గర వున్న స్థలం విషయంలో వివాదం ఏర్పడింది. మహిళలు ఆ స్థలంలో బహిర్భూమి చేస్తున్నారని అలా చేయకూడదని కాలనీ వాసులకు మధ ్య గొడవలు జరుగుతున్నాయన్నారు. ఆ విషయంపై స్థల పరిశీలన చేశామన్నారు. ఇరువురితో మాట్లాడమన్నారు. గ్రామాల్లో ప్రజలు ఎటువంటి సమస్యనైనా సామరస్యంగా పరిష్కారం చేసుకోవాలని సూచించారు. ఐక్యమత్యంగా మెలగాలని, గొడవలు, అల్లర్లకు పోకూడదన్నారు. స్థల వివాదాన్ని త్వరగా పరిష్కారం చేస్తామన్నారు. అంతవరకు ఇరువురిని సంయమనం పాటించి ఘర్షణలు పడకూడదని చెప్పారు. ఏమైనా సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం చేసుకోవాలని సూచించారు.

# ఆలూరు ఎస్ఐ పనితీరు పై ప్రశంసలు

**- ఆలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో గతంలో విధులు**
**- గత అనుభవంతో ప్రజలతో మమేకమై ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం**



**ఆలూరు రూరల్, ఆగస్టు18, ప్రభాతవార్త:** గత అనుభవంతో ప్రజలతో మమేకమై ట్రాఫిక్ సమస్య పరిష్కరిస్తూ అలాగే గతంలో పనిచేసిన అనుభవంతో ప్రతి పల్లెలో గస్తీ నిర్వహిస్తూ మట్కా, మద్యం పై మరియు దొంగతనాల పై అవగాహన సదస్సులు నిర్వహరిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఆయా పల్లెల్లో రౌడీషీట్లరకు కౌన్సిలింగ్ ఇస్తూ అలాంటి కొత్త వ్యక్తులు ఎవరైనా గ్రామాలకు వస్తుంటే తనకు సమాచారం ఇవ్వాలంటూ సిబ్బందితో విధులు నిర్వహిస్తున్నారు. ఒక పోతూ ముఖ్యంగా అరికెర ఆలూరు రూట్‌లో గర్ల్స్ హైస్కూల్ మరియు మోడల్ స్కూల్ విద్యార్థులను ఆకతాయిలు ర్యాగింగ్ చేయకుండా స్కూల్ టైంలో అక్కడ ఇద్దరు కానిస్టేబుళ్లతో గస్తీ నిర్వహింపజేస్తూ అలాగే బస్టాండ్‌లో ఆటోలు, ప్రైవేట్ బస్సులు




ట్రాఫిక్ రూల్ స్ అతిక్రమించిన వాహనాల పై కేసులు నమోదు చేస్తూ జరిమానాలు విధిస్తూ ఆర్టీవోకు పంపించడం జరిగింది. అలాగే ఎవరైనా ఆలూరులో పేకాట, మద్యం, మట్కా వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే రాజకీయాలకు అతీతంగా వారి పై కేసులు నమోదుచేస్తూ వారికి కౌన్సిలింగ్ ఇస్తున్నారు. ఆయన తిరిగి రావడంతో మరల ప్రజలు గతంలో మాదిరిగానే విధులు నిర్వహిస్తారని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# మన అమెరికా తెలుగు అసోసియేషన్ వారి ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**నందికొట్కూరు,ఆగస్టు 18, ప్రభాతవార్త:** పట్టణంలోని సెయింట్‌మేరీస్ పాఠశాలలో మన అమెరికా తెలుగు అసోసియేషన్ (ఎంఎటిఎ) వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం అయిదు గంటలలకు వరకు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పంధన లభించింధి. ఈ సంధదర్భంగా నిర్వాహాకురాలు డాక్టర్.సరస్వతి మాట్లాడుతు అమెరికా మరియు ఇండియా డాక్టర్లు ఎం.ఎ.టి.ఎ. సహాకారంతో ఉచిత వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకు జీర్ణకోశ, కాలేయ వ్యాధులు, కీళ్ళ నొప్పులు, నడుము వాపులు, జనరల్ సర్జరీ, బిపి వ్యాధులకు పరీక్షలు చేసి వారికి అవసరమైన మందులు ఇవ్వడం జరిగిందన్నారు. ఆపరేషన్ ఆవసరమైన వారికి ప్రత్యేక పరీక్షలు నిర్వహించి తగిన సమయం కేటాయించడం జరిగిందన్నారు. దాదాపు 900 మందికి పరీక్షించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయబాస్కర్‌రెడ్డి(ఆర్థోపెటిక్), డాక్టర్.సాయిప్రసాద్ (పీడీయాట్రిక్), డాక్టర్.శ్రీదేవి, డాక్టర్.రవీంద్ర (జనరలత్ సర్జన్లు) పాల్గొన్నారు.

# శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయానికి వెండి కిరీటం నాగపడిగ వితరణ



**బనగానపల్లె, ఆగస్టు18, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయానికి భక్తులు వెండి కిరీటం, నాగపడిగను వితరణ చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి మరియు అసిస్టెంట్ కమిషనర్ జి.కామేశ్వరమ్మ, ఆలయ మాజీ చైర్మన్ పి.వి.కుమార్‌రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురం జిల్లా నార్పల మండలం మద్దెలపల్లె వాస్తవ్యులు శ్రీ గురుదత్త అంబటి గోవిందు వారి కుటుంబ సభ్యులు అమ్మవారి నూతన ఉత్సవమూర్తికి రూ.1,16,904ల విలువ చేసే వెండి కిరీటం మరియు నాగపడిగను ఆదివారం అందజేసినట్లు వారు తెలిపారు. ఈ మేరకు ఆలయ వేదపండితులు, అర్చకులు దాతలచే అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు చేయించి అమ్మవారి తీర్థప్రసాదాలను అందించి ఆశీర్వచనం అందజేశారు.

# బెలుం గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండావిష్కరణ



**కొలిమిగుండ్ల, ఆగస్టు18, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని బెలుం గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆదివారం జెండావిష్కరణ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం బెలుం గ్రామంలోని మెయిన్ రోడ్డు, ఆర్టీసీ బస్టాండ్ నుండి డప్పు వాయిద్యాలతో బాణసంచా కాలుస్తూ ర్యాలీ చేసి ఎస్సీ కాలనీలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో స్వీట్లు పంచుకున్నారు. తదనంతరం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తోళ్ల నాగాంజనేయులు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరగని పోరాటం చేసి ఎట్టకేలకు ఢిల్లీ గడ్డ మీద మాదిగ జాతిని గెలిపించిన ఎస్సీ వర్గీకరణ విజయసారథి మందకృష్ణ మాదిగకు ఎస్సీ వర్గీకరణను అన్ని విధాలుగా స్వాగతిస్తున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి అభినందలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు శివనారాయణ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కడియాల జయరాముడు, ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి కోట ప్రభాకర్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బడితల మారెన్న, టీడీపీ తెలుగుయువత అధికార ప్రతినిధి మంద విజయ్‌కుమార్ తదితర ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ఎస్ఐ నరేంద్ర**



**హాలహర్వి, ఆగస్టు18, ప్రభాతవార్త;** మండలంలోని ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ నరేంద్ర సూచించారు. ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలోని గ్రామాల్లో ఎవరైనా అపరిచిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలన్నారు. అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మి బ్యాంకు వివరాలు కానీ, ఆధార్ నంబర్లను గానీ ఇవ్వకూడదన్నారు. రోజురోజుకు సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సైబర్ నేరాలపై ప్రత్యేక నిఘా ఉంచామని తెలిపారు. సెల్‌ఫోన్‌లో యాప్ డౌన్‌లోడ్ చేసుకుంటే నగలు, నగదు తదితర బహుమతులు అందజేస్తామని ప్రకటనలు నమ్మి మోసపోవద్దని ఆయన ప్రజలకు సూచించారు. సైబర్ నేరాలకు మోసపోతే వెంటనే తమకు సమాచారం అందించాలని ఆయన ప్రజలను కోరారు. అంతేగాకుండా మండలంలోని సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచామని తెలిపారు. ఎవరైనా గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం



**తుగ్గలి,ఆగస్టు 18,ప్రభాతవార్త**

వారంతా చిన్ననాటి స్నేహితులు ఒకే చోట చదువుకున్నారు. పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడగా మరికొంతమంది వ్యాపారం ఇతర ఇతర రంగాలలో కొనసాగుతున్నారు. మండల పరిధిలోని పెండేకల్ ఆర్ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2007-08విద్యాసంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పదహారేళ్ల తర్వాత ఎక్కడెక్కడో స్థిరపడిన వారంత ఒకచోట చేరి వారికి విద్యాబుద్దులు నేర్పిన గురువులను ఆహ్వానించి,విద్యార్థి దశలో జరిగిన అనుభవాలను నెమరేసుకున్నారు. ఒకరినొకరు పలకరించుకుని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు. విద్యాబుద్దులు నేర్పిన గురువులు డివి నారాయణరెడ్డి,నూర్ అహ్మద్,బాలెంద్ధరరావు, ఉపేంద్ర, జాకీర్,మల్లీశ్వరి, పాండురంగరాజు, మురళీనాయుడు, శ్యాంలను ఘనంగా సన్మానించి వారి ఆశీస్సులను తీసుకున్నారు. అలనాటి గురువులు దివంగతులైన నాగభూషణం,హృదయ రాజుల ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ప్రవళిక,అట్లా ఉషారాణి,పావని, నాగలక్ష్మి,లలిత,షేక్ హసీనా, అంజలి,రమీజా,యామిని,భార్గవి,నేసే రాజేష్,అట్ల దివాకర్‌రెడ్డి,కారం గణేష్‌రెడ్డి,ఓజం జయసింహారెడ్డి, మహేంద్ర,అన్వర్ భాష,సోమన్న, చంద్రమోహన్,సుదర్శన్, మణిధర్,నబీరసూల్, బాలు, రామచంద్ర,సుమన్,సుధాకర్‌లతో పాటు మరింతమంది విద్యార్థులు పాల్గొన్నారు.

# పందికోన రిజర్వాయర్‌కు నీటి విడుదలను పెంచాలి

**దేవనకొండ,ఆగస్టు 18,ప్రభాతవార్త**



పందికోన రిజర్వాయర్‌కు నీటి విడుదలను పెంచాలని ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీరశేఖర్,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రంగారెడ్డి, నాయకులు యూసుఫ్‌భాషా, శ్రీరాములు, బజారిలు డిమాండ్ చేశారు. ఆదివారం రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల బృందం హంద్రీనీవా ప్రధాన కాలువను మరియు పందికోన రిజర్వాయర్‌ను, నీటి విడుదలయ్యే స్లూయిస్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల్లో ఆలూరు,పత్తికొండ రైతులను ఆదుకునే పందికోన రిజర్వాయర్‌కు నీటి విడుదల పెంచాలని ఈ ఏడాది హంద్రీనీవా నీరు విడుదల ఆలస్యమైనందున రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రధాన కాలువ నుండి పందికోన రిజర్వాయర్‌కు వచ్చేటువంటి నీటి విడుదల స్థాయిని పెంచాలని అలాగే దేవనకొండ మండలానికి వచ్చే కుడికాలువకు కూడా నీటి విడుదలను పెంచి మండల రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. రిజర్వాయర్‌లో కుడికాలువకు నీటిని విడుదల చేసే గేటు దగ్గర గతంలో అడ్డుకట్ట వేశారని దానిని వెంటనే తొలగించాలని వారు కోరారు. హంద్రీనీవా ప్రాజెక్టు స్థాయిని 100టిఎంసిలకు పెంచాలని పందికోన రిజర్వాయర్ స్థాయిని కూడా పెంచాలని వారు కోరారు. ఈ బృందంలో రైతు సంఘం నాయకులు సిద్దయ్యగౌడ్,కెపి రాముడు,రమేష్,కారుమంచి తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన దేవరగట్టు



**హొళగుంద,ఆగస్టు 18,ప్రభాతవార్త**

రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. శ్రావణమాసం రెండవ ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి తమ మొక్కులు తీర్చుకున్నారు. దేవరగట్టు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు మాలమల్లేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు మహేష్‌స్వామి, గిరిస్వామి,పంపన్నస్వామిలు అభిషేకం,బిల్వార్చన,బండారుఅర్చన,అమ్మవారికి కుంకుమార్చన, ఆకుపూజ,మహా మంగళారతి తదితర పూజలు నిర్వహించారు. భక్తులు కుంకుమ,బండారు ప్రతి మెట్టుకు అంటిస్తూ గిరిపైకి ఎక్కారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించారు.

# బాల్యంలో వివాహాలు చేసి వారి గొంతు నొక్కకండి




**నంద్యాల, హస్పటల్,ఆగస్టు 18,ప్రభాతవార్త**

తల్లిదండ్రులు బాలికలు బారమని బాల్యముతో వారికి వివాహాలు చేసి వారి గొంతు నొక్కకండిని అంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలలహక్కుల పరిరక్షణ కమీషన్ మాజీ సభ్యురాలు వై. రాజేశ్వరి అన్నారు.అదివారమ నంద్యాలపట్టణంలోని నందమూరి నగరులో ఉన్న స్టార్ సొసైటి నేతాజీ హస్టల్ నందు ఐడియస్ నోడల్ అఫీసరు లీలావతీ నేతృత్వంలో బాలవివాహాలపై అవగామణ సదస్సు నిర్వహించారు. అంతకు ముందు బాల్యవివాహాలుపై ర్యాలీ నిర్వహించారు.ఈసదస్సులు తీలావతీ .రాజేశ్వరమ్మలు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నేటికి పురాతన కాలపు అలవాట్లు కొనసాగిస్తున్నారని చెప్పారు. బాలికలు ఎదిగేకొద్ది తల్లిదండ్రులకు చాలా బారమని నేటికి అనుకుంటున్నారు. అందుకే వారికి 14నుండి 16సంవత్సరాలు ఇంకా కొన్ని చోట్ల 13,14లోపై వివాహాలు చుస్తున్నారని చెప్పారు. ఇలా చేయడముతో ఎంతో భవిషత్తు ఉన్న బాలికల గొంతు నొక్కుతున్నారని చెప్పారు. అలాగే చేయ్యడము చాలా నేరము ఘోరమన్నారు. పొరపాటున వారిక అలా వివాహాలు చేయడముతో వారికి కుటుంబ వ్యవస్థ, వివాహ బందాల మీద అవగాహణ లేక పోవడముతో చాలా వివాహాలు వీగి పోతున్నాయని చెప్పారు అలాగే కాకుండా వారికి మంచి విద్యా బుద్దులు నేర్పి వారికి కాళ్ల మీద వారు నిలబడే స్థాయికి వచ్చిన పిదప వివాహాలు చేస్తే భవిషత్తు మీద వారికి నమ్మకము కలుగుతుందని చెప్పారు.

# అనాధలైన చిన్నారులకు ఆర్థిక సహాయం



**దేవనకొండ,ఆగస్టు 18,ప్రభాతవార్త**

ఆలూరు నియోజకవర్గం హాలహర్వి మండలంలోని గూళ్యం గ్రామంలో నూర్ భాషా దూదేకుల సంఘం దేవనకొండ టౌన్,పి కోటకొండ ఉసేని జమాత్ మరియు జొహరాపురం వారు ఆర్థిక సహాయంలో పాలు పంచుకుని రూ.1,71,000లు అనాధలైన చిన్నారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దూదేకుల నూర్ భాష సంఘం గౌరవ అధ్యక్షులు సాయిబాబా,రాష్ట్ర ఉపాధ్యక్షులు రిటైర్డ్ తహశీల్దార్ షేక్షావలి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాలిక్ భాషా,ఆలూరు తాలుక అధ్యక్షుడు జొహరాపురం సాలిసాబ్,దేవనకొండ టీచర్ నబీరసూల్,రెయిన్‌బో స్కూల్ అలిపిర,గిద్దలూరు ముజీబూర్ రెహమాన్,పిఎస్ రెహమాన్,రాజాసాబ్,క్లాసిక్,గుంతకల్ జాఫర్,లిక్కన్న భాష,గువ్వల దొడ్డి బ్రదర్స్,పి కోటకొండ దూదేకుల సభ్యులు మసాల పెద్దయ్య,దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి ఆపరేషన్ వైద్యశిబిరానికి విశేష స్పందన...

**- అవోపా సేవలను సద్వినియోగం చేసుకోవాలని అవోపా పట్టణాధ్యక్షులు వంకదారు శ్రీనాథ్‌గుప్తా**



**ఆదోనిలీగల్, ఆగస్టు18, ప్రభాతవార్త;** ఆర్యవైశ్య అఫీషియల్స్ మరియు ప్రొఫెషనల్ అసోసియేషన్ (అవోపా) వారి ఆధ్వర్యంలో నంద్యాల శాంతిరామ్ ఆస్పత్రి సహకారంతో దాత ప్రముఖ ఎన్ఆర్ఐ కాకుబాళ్ నగేష్ సౌజన్యంతో ఆదివారం పట్టణంలో ఆర్యవైశ్య హాస్టల్‌లో నిర్వహించిన ఉచిత కంటి ఆపరేషన్ వైద్యశిబిరానికి విశేష స్పందన లభించినట్లు అవోపా ప్రెసిడెంట్ వంకదారు శ్రీనాథ్‌గుప్తా తెలిపారు. దాదాపు 218 మంది రోగులు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారని చెప్పారు. అవసరమైన ప్రతిఒక్కరికీ విలువైన కంటి శుక్లాన్ని ఉచితంగా అమర్చి అక్కడ ఆస్పత్రిలో రోగులకు ఉండడానికి కావాల్సిన ఆహారం, వసతి సౌకర్యాలు ఉచింగా కల్పిస్తా మన్నారు. తద్వారా ఖరీదైన వైద్యానికి నోచుకోని ఎంతోమందికి దారి చూపి కంటిచూపు కలిగించడంలో ఆరోగ్యవంతులు సఫలీకృతులైనందుకు తమకెంతో ఆనందంగా ఉందని శిబిరం సౌజన్యకర్త కాకుబాళ్ నగేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదోని పట్టణ అవోపా అధ్యక్ష కార్యదర్శులు వంకదారు శ్రీనాథ్‌గుప్తా, నాయకంటి రఘు, కోశాధికారి యాదగిరి, వెంకటేశ్వర్లు, సభ్యులు వెంకటేష్‌బాబు, రాజేష్, మహిళా విభాగ్ అధ్యక్ష కార్యదర్శులు వంకదారు మమతాశ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# దేవనకొండ సిఐగా ఓ విజయభాస్కర్



**దేవనకొండ,ఆగస్టు 18,ప్రభాతవార్త :** దేవనకొండ సిఐగా ఓ విజయభాస్కర్ ఆదివారం పదవీ భాద్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేకాట,మట్కా,కర్ణాటక మద్యంపై ప్రత్యేక నిఘా ఉంచి అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాల్లో గొడవలకు,ఘర్షణలకు దూరంగా ఉండి ప్రశాంతమైన జీవనం గడపాలని కోరారు. గ్రామాల్లో ఏవైన సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించే దిశగా పని చేస్తామన్నారు.

# గిరిజన గురుకుల బాలికల పాఠశాలను ఆలూరులోనే కొనసాగించాలి



**ఆలూరు,ఆగస్టు 18,ప్రభాతవార్త :** గిరిజన గురుకుల బాలికల పాఠశాల వేరే ప్రాంతానికి మార్చే ఆదేశాలను వెనక్కి తీసుకుని గిరిజన గురుకుల బాలికల పాఠశాలను ఆలూరులోనే కొనసాగించాలని డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మైన,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి గిరిమూర్తిలు అన్నారు. ఆదివారం ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలూరు మండల కేంద్రంలో ఉన్న ఏపి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ అనేది మారుమూల ప్రాంతాలలో ఉన్న గిరిజన ప్రజల యొక్క పిల్లల సంక్షేమం కోసం,గిరిజన విద్యార్థులకు విద్యను అందించడం ద్వారా వారిని అభివృద్ధి చేయడానికి మరియు వారికి విలువలు మరియు సమాజంలో వారి ప్రాముఖ్యతను పెంచడానికి ఏర్పాటు చేశారన్నారు. 2016లో మండల కేంద్రంలో ఉన్న బాలుర గిరిజన ఆశ్రమ పాఠశాల భవనంలోని కొన్ని గదులలో బాలికల గిరిజన గురుకుల పాఠశాలకు సొంత స్థలం లేకపోవడంతో తాత్కలికంగా ప్రారంభించారన్నారు. ఇందులో ప్రస్తుతం నెరణికి తాండ,అరికెర తాండ,కొత్తపేట గ్రామాల యొక్క విద్యార్థులు 297మంది విద్యనభ్యసిస్తున్నారన్నారు. మంచి ఉత్తీర్ణత సాధించడంతో ట్రిబుల్ ఐటి సీట్లు కూడా పొందారన్నారు. అయితే ప్రస్తుతం బాలుర గిరిజన ఆశ్రమ పాఠశాల మరియు బాలికల గిరిజన గురుకుల పాఠశాల ఈ రెండు పాఠశాలలు ఒకే కాంపౌండ్‌లో ఉండడం సమస్యగా మారిందన్నారు. బాలికల గిరిజన గురుకుల పాఠశాల వేరే ప్రాంతానికి మార్చాలని ఉన్నతాధికారులు ఆదేశాలు ఇవ్వడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారన్నారు. పాఠశాలను వేరే చోటుకి మార్చకూడదని విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు వ్యతిరేకిస్తున్నారన్నారు. గిరిజన గురుకుల పాఠశాలను ఆలూరులోని కొనసాగించాలని అలాగే స్థలం కేటాయించి భవనాలు నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి షాకీర్ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఏకగ్రీవంగా ఎన్నిక



**నందికొట్కూరు,ఆగస్టు 18,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఎపిజిఇఎ)తాలూకా నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లుగా ఎన్నికల అధికారి శ్రీహరి ప్రకటించారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ అతిథి గృహం ఆవరణంలో ఎన్నికలు నిర్వహించారు.తాలుకా ఎన్నికల్లో భాగంగా 19 స్థానాలకు పోటీ నిర్వహించగా ఒక్కొక్క స్థానానికి ఒక్కొక్క నామినేషన్ రావడంతో అన్ని స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. అధ్యక్షడుగా కె.బాలరాజు, ప్రధాన కార్యదర్శిగా ఆర్.నర్స రాజు, సహాధక్ష్యదుగా కె.రషీద్, కోశాధికారిగా పి,రాముడు,ఉపాధ్యాక్షులుగా భువనేశ్వరీ, జగదీష్‌కుమార్, రంగస్వామి, కృష్ణమూర్తి, జ్యోతి, నూరుల్లా, నాగేశ్వరమ్మ, జాయింట్ కార్యదర్శిలుగా గుట్టలయ్య, మహాబూబ్‌బాష, శ్రీనువాసులు, జాఫర్,కామేశ్వరప్రసాద్, రామచంద్రయ్య,మద్దిలేటి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా టైపిస్టు వెంకటస్వామి ఎన్నిక అయినట్లుగా ప్రకటించారు. ఎన్నికల పరిశీలకులుగా ఎపిజిఇఎ నంద్యాల జిల్లా అధ్యక్షకార్యదర్శిలు నాగేంద్రప్ప, తిరుపాలయ్య వ్యవహారించారు.

# భాదితులకు న్యాయం చేస్తాం

**ఆదోని,ఆగస్టు 18,ప్రభాతవార్త :** ఆదివారం తెల్లవారుజామున భారీ వర్షానికి భారీ చెట్టు కొట్టంపై పడడంతో కొట్టం పూర్తిగా ధ్వంసమైంది. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి ఆదివారం భాదితులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాదిత ఈరన్న కుటుంబానికి ప్రభుత్వం ద్వారా అందాల్సిన సహాయాన్ని అందించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జాతీయ విపత్తు సంస్థ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయానికి సిఫారసు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ,విఆర్‌ఓలు పాల్గొన్నారు.

# త్రైత సిద్ధాంత భగవద్గీత, శ్రీకృష్ణ జన్మాష్టమి విశిష్టతపై ప్రచారం



**గడివేముల, ఆగస్టు18, ప్రభాతవార్త;**

మండలంలోని బుజనూరు, ఆళ్లగడ్డ గ్రామాల్లో త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథముల హిందూ ధర్మ ప్రచారం నిర్వహించారు. శ్రీ కృష్ణ భగవానుడికి మాత్రమే ఊరేగింపు చేయాలని, దేవుడే అవతరించి ఒక మనిషిగా జన్మిస్తే ఆయనను భగవంతుడు అని అంటామని త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి హిందూ జ్ఞాన వేదిక మిడుతూరు కమిటీ అధ్యక్షులు రామచంద్రుడు తెలియజేశారు. అలాంటి భగవంతుడే శ్రీ కృష్ణుడు, ఆయనను మాత్రమే అందరూ దైవంగా గుర్తించాలి అని ఊరిలోని వారందరికీ తెలియజేసేందుకు ఈ ఊరేగింపు కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. పూర్వం శ్రీకృష్ణాష్టమి 11 రోజులపాటు చేసేవారని, చివరగా చవితి రోజున ఊరేగింపు చేసి ముగించేవారన్నారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి హిందూ జ్ఞాన వేదిక మిడుతూరు కమిటీ అధ్యక్షులు రామచంద్రుడు, కురువ శ్రీనివాసులు, రాఘవేంద్ర, రవి, కె.శ్రీనివాసులు, గోకారి, జగదీష్, సుజాత, హైమావతి, సుబ్బలక్ష్మి, రమణమ్మ, రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 22న సంగమేశ్వరం ఫుడ్‌కోర్టు వేలం పాట

**నంద్యాల,ఆగస్టు 18,ప్రభాతవార్త:**

సంగమేశ్వరంలోని ఫుడ్‌కోర్టు ఈ నెల 22వ తేదీన కలెక్టరేట్‌లోని పర్యాటకశాఖ కార్యాలయంలో వేలం పాట నిర్వహిస్తున్నట్లుగా జిల్లా పర్యాటక అధికారి సత్యనారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. అలాగే ముచ్చుమర్రిలో అసంపూర్తిగా నిర్మాణంలో నున్న కట్టడాన్ని వేలం వేస్తున్నామని తెలిపారు. ఆసిక్త గల వ్యక్తులు రూ.5 వేలు దరావత్తు జిల్లా కలెక్టర్ చైర్మన్ జిల్లా పర్యాటక మండలి వారి పేరు మీద చెల్లించి వేలంలో పాల్గొన వచ్చునన్నారు. పూర్తి వివరాలకు 7995087089, 8297098022 సంప్రదించాలని ఆయన తెలిపారు.

# మంత్రి లోకేష్‌కు తెలిపిన సమస్యకు పరిష్కారం

**- సమస్యను "ఎక్స్" పోస్టు చేసిన యువకుడు**
**- స్పందించిన మంత్రి నారా లోకేష్**





**కర్నూలు మున్సిపల్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** నగరానికి చెందిన ఓ యువకుడు ప్రముఖ సామాజిక మాధ్యమం "ఎక్స్"లో పోస్టు చేసిన సమస్యను రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అదేశాలతో నగర పాలక సంస్థ అధికారులు 24 గంటల్లో పరిష్కారించారు. నగర శివారులో ఉల్చాల రోడ్డులోని స్కంద లోటస్ గెటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో రహదారిపై మురుగునీరు నిల్చి దుర్వాసన వస్తుందని అక్కడ నివాసముంటున్న అభిషేక్ అనే యువకుడు ఈనెల 7న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేశారు. పదిరోజులైనా సమస్య పరిష్కారం కాకపోవడంతో ఎక్స్‌లో మంత్రి లోకేష్‌ను ట్యాగ్ చేసి విషయాన్ని పోస్ట్ చేశాడు. స్పందించిన లోకేష్ తన బృందంతో సమస్యను పరిష్కారిస్తామని హామి ఇచ్చారు. అదే ఎక్స్‌లో స్పందించిన నగర పాలక అక్కడ అన్నివైపులా ప్రహారిగోడలు ఉండడం, మురికి, వర్షపునీరు బయటకు వెళ్లడానికి వీలు లేకపోవడంతో సమస్య పరిష్కరించేందుకు అలస్యమైందని వివరణ ఇచ్చింది. వెంచర్‌లో సరైన ప్రధానకాల్వలు నిర్మిం చకపోవడంతో ఈ సమస్య పునరావృతం అవుతుందని నూతనంగా నిర్మించిన ఈప్రాంతంలో ఇంకా పూర్తిస్థాయి గృహాలు, రహదారులు మురికికాల్వలు ఏర్పడకపోవడం వలన మురికి కాల్వల కొరకు సరైన ప్రణాళిక లేదని ఎక్స్‌లో మంత్రి దృష్టికి నగర పాలక తీసుకెళ్లింది. మంత్రి లోకేష్ అదేశాలతో 1.70 కిలోమీటర్ల వరకు కచ్చ కాల్వ నిర్మించి, గల్వర్ ద్వారా మురికినీటిని తొలగించి సమస్య తాత్కాలికంగా పరిష్కరించామని శాశ్వత పరిష్కారానికి సర్వే చేయించి అవసరమైన చర్యలు తీసుకుంటామని నగరపాలక ఎక్స్‌లో వెల్లడించింది. తక్షణమే యుద్ధ ప్రాతిపదికన తాత్కాలిక పనులు పూర్తిచేయడంతో నగరపాలక అధికారులను ఎక్స్ వేదికగా అభినందించారు.

# పైసలు ఇస్తేనే పంట నమోదు..!

**- అసిస్టెంట్‌కు మరో అసిస్టెంట్**
**- నిబంధనలకు విరుద్ధంగా విధులు నిర్వహిస్తున్న ఓవిఏఏ**

**ఆదోని రూరల్, ఆగస్టు 18, ప్రభాతవార్త**

అంతేకాకుండ ఆ అధికారి సచివాలయంలో సమయపాలన పాటించకుండ ఉదయం వచ్చి హాజరు పట్టిక నమోదు చేసి ఆ తర్వాత ఆర్‌బికెలో ఉండకుండ పోతున్నారని ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వం ఒకవైపు పకడ్బందీగా పంట నమోదు చేయాలని చెబుతున్నా అవి ఏమీ పట్టనట్లు ప్రభుత్వ ఆదేశాలను గాలికి వదిలేసి ఆదాయమే మార్గంగా ఒక అసిస్టెంట్ ఏర్పాటు చేసుకుని డబ్బులు వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటూ వారికి ఇష్టం వచ్చినట్లు పంట నమోదు చేస్తూ రైతన్నలను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నట్లు బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆయన ఎంచుకున్న అసిస్టెంట్ ఓ మీసేవ ఆపరేటర్ అన్నట్లు సమాచారం. ఇప్పటికైనా ఇలాంటిఇ అగ్రికల్చర్ అసిస్టెంట్లపై మండల స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆ గ్రామస్తులు కోరుతున్నారు.

రైతన్నలకు ప్రభుత్వం రైతుభరోసా,పిఎం కిసాన్ లాంటి సంక్షేమ పథకాలు మరియు ఇన్‌పుట్ సబ్సీడీ రావాలన్న,పంట దిగుబడులు విక్రయించుకోవాలంటే కూడా పంట నమోదు తప్పనిసరి. రైతులు ఇబ్బంది పడకుండ ఉండేందుకు ప్రభుత్వం పంట నమోదు కార్యక్రమం పెట్టింది. అందులో భాగంగా పంట సాగు చేసిన ప్రతి రైతు పంట నమోదును చేసుకోవాలి. ఈ పంట నమోదు కార్యక్రమాన్ని గ్రామంలో విలేజ్ లెవెల్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు పంట నమోదు కార్యక్రమం చేయాల్సి ఉంటుంది. కానీ ఒక విలేజ్‌లో మాత్రం ఆ అగ్రికల్చర్ అసిస్టెంట్ బయట వ్యక్తిని అసిస్టెంట్‌గా ఏర్పాటు చేసుకుని ఆయనకు రైతు జిరాక్స్‌తో పాటు పైసలిస్తేనే పంట నమోదు చేసేవిధంగా ఒక అసిస్టెంట్ ఏర్పాటు చేసుకుని ఆయన దగ్గర నుంచి ఈ విలేజ్ లెవల్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ఆయన ఇచ్చిన పంట నమోదు రిపోర్టు ఆధారంగా ఈ క్రాప్ బుకింగ్ చేస్తూ రైతన్నలను ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు సమాచారం.

## ప్రజాశాంతి భంగం కలిగిస్తే కఠిన చర్యలు



**నంద్యాల, ఆగస్టు 18, ప్రభాతవార్త:** సత్ప్రవర్తనతో జీవించాలని నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారు. నంద్యాల జిలల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్‌రాణా ఆదేశాల మేరకు శాంతిభద్రతల పరిరక్షణ, నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఆదివారం జిల్లా వ్యాప్తంగా వివిధ పోఈసు స్టేషన్ల పరిధిఒ నివసిస్తున్న రౌడీ షీటర్లుగా కలిగిన వ్యక్తులను సంభంధిత పోలీసు అధికారులు స్టేషన్లకు పిలిచి సత్ప్రవర్తనతో జీవించాలని, నేరప్రవృత్తికి స్వస్తి పలకాలని కౌన్సిలింగ్ ఇచ్చారు. వారు ప్రస్తుతం జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు. నిరంతరం మీ కదల్కిలపై నిఘా ఉంచడం జరుగుతుందని, నేరప్రవృత్తిని విడనాడకుంటే కఠిన చర్యలు తప్పవని రౌడిషీటర్లుగా గుర్తించిన వారిని పోలీసు అధికారులు హెచ్చరించారు.

## మిడుతూరు ఎస్ఐగా ఓబులేష్



**మిడుతూరు, ఆగస్టు18, ప్రభాతవార్త;** మిడుతూరు మండల ఎస్ఐగా ఓబులేష్ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్ఐగా పనిచేస్తున్న జగన్‌మోహన్ బండిఆత్మకూరు మండలానికి బదిలీపై వెళ్లగా, ఆలూరు పోలీస్‌స్టేషన్ నుంచి బదిలీపై మిడుతూరుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. సమస్యలు ఉన్న ప్రజలు నేరుగా తనదృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

**- అక్రమంగా కర్ణాటక మద్యం, నాటుసారా తయారీ చేస్తే జైలుకే.. ; సీఐ శ్రీరామ్**

**ఆదోనిటౌన్, ఆగస్టు18, ప్రభాతవార్త;** అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, అక్రమంగా కర్ణాటక మద్యం సరఫరా, నాటుసారా తయారీ చేస్తే జైలుకు పంపుతామని ఆదోని వన్ టౌన్ సీఐ శ్రీరామ్ హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం అక్రమ నాటుసారా తయారీ, అమ్మకం, కర్ణాటక మద్యం విక్రయదారులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎవరైనా చట్ట వ్యతిరేకంగా నాటుసారా తయారీ లేదా అమ్మకాలు కానీ కర్ణాటక రాష్ట్రం నుంచి మద్యాన్ని తెచ్చి అమ్మినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి, పీడీ యాక్ట్ కింద జిల్లా బహిష్కరణ చేస్తామన్నారు. రెండు సంవత్సరాలపాటు జైలుకు తరలిస్తామన్నారు. ఇప్పటికైనా నేర ప్రవృత్తిని మార్చుకుని మంచి ప్రవర్తనతో జీవనం సాగించాలని సూచించారు. ఎప్పటికప్పుడు అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వైద్య సిబ్బంది లేకపోవడంతో ఆరోగ్య కేంద్రానికి తాళం..

**- డిఎంహెచ్ఓ స్పందించాలి**

**ఆలూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మొలగవల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్య సిబ్బంది లేకపోవడంతో ఆ గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో పది పడకల ఆసుపత్రి, 24గంటలు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాల్సి ఉంది. ఆదివారం దారింటి బాబు అనే వ్యక్తి మద్దికెర రోడ్డులో సైకిల్ మోటార్ ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ సిబ్బంది ఎవరూ లేకపోవడంతో గ్రామస్తులు అక్కడికి చేరుకుని తాళం వేసి ఆందోళన వ్యక్తం చేశారు. కనీసం ఒక్కరు కూడా లేకపోవడంతో నిరసన వ్యక్తం చేసి కర్నూలు డిఎంహెచ్ఓకి హాస్పిటల్ సిబ్బందిపై ఫిర్యాదు చేశారు. గాయపడిన వ్యక్తిని అంబులెన్స్‌లో ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మొలగవల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా వ్యాప్తంగా 20నుం డి 24 వరకు అదారు క్యాంపులు

**నంద్యాల, ఆగస్టు 18, ప్రభాతవార్తప్రతినిధి**

రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 20నుండి 24వ తేది వరకు గ్రామ వార్డు సచివాలయలు స్కూళ్లు కాలేజిలు అంగన్‌వాడీ కేంద్రాల్లో అదారు క్యాంపులు నిర్వహించనున్నారు. ఈ కా ్యంపుఎలో కొత్త అదారు కార్డులకు నమోదు చేయడంతో పాటు ఐదేల్లు దటిని చిన్నారులకు బయోఎమెట్రిక అపేండట్ చేయనున్నారు. అలాగే పదేళ్లుగా అదారు కార్డుఉ అప్డేట చేసుకొని వారికి కూడా అప్డేట్ చేయనున్నారు. బయోమెట్రిక అప్డేట్టఒ పాటు పేరు అడ్రస్ మొబైయిల నంబరులో మారు ్పలు చేయనున్నారు. అగస్టు 20నుండి 24వ తేది వరకు అదార్ కాంయంపులు చేయనున్నారు. ఇటీవల పుట్టిన వారికి కొత్త అదారు కారు ్డలు జారీ




గతంలో అదారు కార్డులు తీసుకుని నంబందనలల మేరకు అప్డేట్ చేసుకోవాల్సిన వారు 1.83 కోట్ల మంది ఉన్నారని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయివారి కోసం అగస్టు 20నుండి 24వ తేది వరకు ఐదు రోజుల పాటు ప్రభుత్వం ప్రత్యేక అదారు క్యాంపులు నిర్వహించనుందవి అదారు జారీ చేసే యూఐటిఏఐ సంస్థ నిబందనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం గత రెడెల్లేగా ప్రతి నెల గ్రామ వార్డు సచివాలయల అద్వర్యంలో అదారు క్యాంపులు నిర్వహిస్తుంది అగస్టులో అదారు ప్రత్యేక క్యాంపుల నిర్వహణపై గ్రామ వార్డు సచివాలయలశాఖ డైరెక్టరు అన్ని జిల్లా కలెక్టర్లకు అదేశాలు జారీ చేశారు గ్రామ వార్డు సచివాలయలతో పాటు కాలేజిలు ,పాఠశాలలు అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రత్యేక క్యాంపుల నిర్వహించనున్నారు.

## నేడు పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ

**- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల, ఆగస్టు 18, ప్రభాతవార్త:** ఈ నెల 19వ ఈతేదీన నంద్యాల కలెక్టరేట్ లోని సెంటీనరీ హాలులో ప్రజా ఫిర్యాదుల సరాష్కార వేదిక కార్యక్రం ద్వారా ప్రజల నుండి అర్జీలు స్వీకరించనున్నట్లుగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే ప్రక్రియను పబ్లిక్ గ్రివియన్స్ రెన్రడెస్సల్ సిస్టం ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీరించే పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ కార్యక్రమానికి ఉదయం 9.30 జిల్లా అధికారులు అందరు హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకివర్గ, డివిజన్ స్థాయిలో కూడ గ్రివియన్స్ నిర్వ హిస్తున్నట్లుగా ఆమె తెలిపారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

**- పాణ్యాం సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డి**
**- గడివేముల పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన నూతన సీఐ**



**గడివేముల, ఆగస్టు18, ప్రభాతవార ;** పాణ్యం నూతన సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డి ఆదివారంనాడు గడివేముల పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా గడివేముల పోలీస్‌స్టేషన్‌లోని పోలీసు సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం ఫ్యాక్షన్ గ్రామమైన పెసరవాయిలో పర్యటించి గ్రామ ప్రజలతో మాట్లాడారు. సీఐ కిరణ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఫ్యాక్షన్ జోలికి ఎవరూ వెళ్లరాదన్నారు. పిల్లలను బాగా చదివించుకోవాలని, ఆర్థికంగా రాణించాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. గ్రామాభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే తమదృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సీఐ వెంట ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ రామలింగారెడ్డి, నాగార్జునుడు, కానిస్టేబుళ్లు నాగార్జున, తేజరెడ్డి, రామకృష్ణ, చెన్నయ్య, హిమాంసాహెబ్, మహిళా పోలీసు జ్యోతి పాల్గొన్నారు.

## శ్రీగిరిలో వైభవంగా పల్లకీ ఉత్సవం

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు18, ప్రభాతవార్త**

లోక కల్యాణం కోసం దేవస్థానం ఆదివారంనాడు రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా)జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతి పూజ జరిపించబడింది. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.



## చిత్రం తీపి జ్ఞాపకం.. దృశ్యం మనోహరం..!

**- మధుర జ్ఞాపకాలను పదిలపరిచే ఫోటోగ్రఫీ..**
**- ఒక్క ఫోటోతో వంద భావాలు..**
**- వెయ్యి మాటలతో చెప్పలేని భావాన్ని చెప్పేదే ఫోటో..**
**- రీల్ కెమెరా నుంచి ఎన్నో మార్పులు..**
**- సెల్‌ఫోన్ మొదలు డిజిటల్ దాకా చిత్రీకరణ..**
**- నేడు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం..**

**కోసిగి, ఆగస్టు 18, ప్రభాతవార్త**

"కంటెంట్ ఎంత బావున్న దానికి తగ్గ కటౌట్ లేకపోతే ఆ స్టోరీ వేస్ట్.. అంత గొప్పదనం తెలిపే కటౌట్‌ను కేవలం ఒక్క క్లిక్‌తో క్రియేట్ చేయొచ్చు.. ఒక్క ఫోటోతో ఎన్నో భావాలను బాహ్య ప్రపంచానికి తెలియజేసే శక్తి ఒక్క ఫోటోగ్రఫీకే ఉంది.. వర్దమానఅంశాలను భవిష్యత్ తరాలకు అందిస్తున ్న మధుర జ్ఞాపకాలను తరతరాలకు భద్రపరుస్తుంది ఫోటో.. మానవ జీవితానికి ఈ ఫోటోగ్రఫీకి అవినాభావ సంబంధం ఉంది.. కాల గర్భంలో కలిపిపోయే ఎన్నో విషయాలను స్వీట్ మెమోరీస్‌గా ఫోటోలే నిదర్శంగానిలుస్తాయి.. బ్లాక్ అండ్ వైట్‌తో మొదలైన ఫోటోగ్రఫీ కాలానికి తగ్గట్టు కలర్‌ఫుల్‌గా మారింది.. దీంతో ఫోటోగ్రఫీ రోజురోజుకు ఎన్నో ప్రత్యేకతలను పరిచయం చేస్తూ కొత్త పుంతలను తొక్కతోంది..

నేడు ప్రపంచ ఛాయాచిత్ర(ఫోటోగ్రఫీ)దినోత్సవం..

వందల భావాలను ఒక్క ఫోటోలో చూపించగల శక్తి ఫోటోగ్రఫీకి ఉంది.. మనిషి జీవితంలో ఎన్నో మధుర జ్ఞాపకాలను పదిలపరిచేది..ఎన్నో విలువైన రూపాలను ఇప్పటికీ ఎప్పటికీ ఎనాటికీ నిలిపి ఉంచేది ఒక్క ఫోటో మాత్రమే.. మనిషి మరణించినా..సజీవంగా నిలిపేది..మనసులోని భావాలను కళ్లముందు నిలిపేది..కాలగర్భంలో కలిసిపోయిన చరిత్రను చూపేదీ ఫోటోగ్రఫీ..ఆనాడు పెద్ద పెద్ద పట్టణాలకు, ఉన్నత వర్గాలకే పరిమితమైన ఫోటో నేడు మారిన సాంకేతిక విలువలతో సామాన్యుల చెంతకుచేరిందని చెప్పవచ్చు..నేడు మారుమూల గ్రామాల్లో సైతం సెల్‌ఫోన్ ద్వారా ఫోటో తీసుకునే పరిస్థితి ఉంది..ఒకప్పుడు రీల్‌కెమెరాలతో ఫోటోలు తీసే స్థాయి నుంచి ఇప్పుడు మెమొరీ కార్డులతో వందలాది చిత్రాలు భద్రపరిచే స్థాయికి ఫోటోగ్రఫీ ఎదిగింది.. ఇంతటి పరిజ్ఞానం వెనుక ఎన్నో అధ్యయానాలు, పరిశోధనలు నిరంతర కృషి దాగి ఉంది.. అలాంటి వారిని, చరిత్రను గుర్తు చేసుకోవడమే ఈ అంతర్జాతీయ ఫోటోగ్రఫీ ముఖ్య ఉద్దేశ్యం..ఇక ఫోటోగ్రఫీ గురించి తెలుసుకుందాం..

ఫ్రాన్స్‌కు చెందిన లూయిస్ జెఎం డాగ్యూరే 1837లో ఫోటోగ్రఫీని కనుగొన్నారు.. అంతకు ముందు 1826లో ఫ్రాన్స్‌కు చెందినజోసెఫ్ వైసీ ఫోరా నిప్సీ ఫోటోగ్రఫీని చరిత్రలో తొలిసారిగా ఛాయా చిత్రాన్ని తయారు చేసారు.. ఇంటి వెనుక పెరట్లో 8 గంటల పాటు ఛాయా చిత్రాన్ని సిల్వర్ ప్లేట్‌పై ఆయన బంధించారు.. కానీ దానిని ఎక్కువ రోజులు కాపాడలేక పోవడంతోడాగ్యూరే రూపొందించిన విధానానికి ఫ్రెంచ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఆమోద ముద్ర వేసింది.. రసాయనాలతో రూపొందించిన ప్లేట్‌పై కాంతి చర్యతో ఓ రూపాన్ని బంధించడమే ఫోటోగ్రఫీ..ఇక 1939 ఆగస్టు 19వ తేదిన ఫ్రాన్స్ ప్రభుత్వం ఫోటోగ్రఫిపై పేటెంట హక్కులను కొనుగోలు చేసి దానిని ప్రపంచానికిఉచితంగా అందించింది.. అందుకే ప్రతి ఏటా ఆగస్టు 19న ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవంగా జరుపుకుంటారు.. మన దేశంలో బ్రిటిష్ ఉన్నతాధికారులు జమీందార్లు, సైనికులు మాత్రమే ఫోటోగ్రఫీని ఉపయోగించేవారు.. 1877 నుంచి దీనినిసామాన్యులకు అందుబాటులోకి వచ్చింది..

**ఫోటోగ్రఫీలో మార్పులు:** ఫోటోగ్రఫీలో మొదటి నుండి నేటికీ ఎన్నో మార్పులు వచ్చాయి.. మొదట్లో ఫలకాలపై చిత్రాలను బంధించేవారు..ఆ తరువాతకెమెరాలు రూపొందించి నెగటివ్ రీల్ రూపొందించారు..తొలినాళ్లలో ముసుగు వేసుకున్న కెమెరాల నుండి నేడు డిజిటల్ కెమెరా సెల్‌ఫోన్‌లో కెమెరా వరకు ఫోటోగ్రఫీ రూపాంతరం చెందింది.. ఈ తరువాత ఫోటో బ్లాక్‌అండ్ వైట్ నుండి కలర్ ఫోటోగ్రఫీవచ్చింది.. అప్పట్లో ఫోటోగ్రాఫర్ డార్క్ రూమ్‌లో రసాయనాల ద్రావణంలో రీళ్లను డెవలప్ చేసి ప్రింటింగ్ మిషన్ పై ఫోటోలుకడిగేవారు.. కాలక్రమంలో 2డి, 120, 35 మొమొరీతో ఫోటోలు తీయడం మొదలైంది.. ప్రస్తుత డిజిటల్ యుగంలో రీల్‌కెమెరాలు ప్రింటింగ్ మిషన్ డార్క్ రూమ్ అన్ని మాయమై మెమొరీ కార్డు ప్రవేశంతో డిజిటల్ ఫోటోగ్రఫీ ఆధిపత్యం చెలాయిస్తోంది..

## ఖాకీ వనంలో.. నిండు ప్రాణం బలి..!?

**: ఫిర్యాదుల కోసం పోలీసు స్టేషన్ వచ్చే మహిళలపై చిన్న చూపు**
**: ఎవరికి చెప్పిన న్యాయం జరగకపోవడంతో.. ఆత్మహత్యలే శరణ్యం**
**: ప్యామీలి కౌన్సిలింగ్ పోలీసు స్టేషన్‌కు వచ్చిందంటే పండుగనే**
**: పోలీసుశాఖలో పట్టు తప్పుతున్న శాంతి భద్రతాలు**



**ఆత్మకూరు, ఆగస్టు18, ప్రభాతవార్త:** ఖాకీ వనంలో... కామాందుడు చేసిన నిర్లక్ష్యానికి ఓ నిండు ప్రాణం బలి అయిన సంఘటన ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్ పరిధిలో చొటుచేసు కుందని చెప్పవచ్చు. ఓ పోలీసు స్టేషన్‌లో గతంలో విధులు నిర్వహించిన ఓ కానిస్టేబుల్ ప్యామీలి కౌన్సిలింగ్ పేరుతో భార్య భర్తలు స్టేషన్‌కు వెళ్లితే మత్తులో ఉన్న భర్తను గమనించిన ఆ కానిస్టేబుల్ తరుచుగా ఆ మహిళతో ఫోన్‌లో మాట్లాడడం మొదలు పెట్టడం ప్రారంభించారు. ఈ విషయాని గమనించిన భర్త పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తెలిసిన స్నేహితులతో బంధువులతో విషయం చెప్పిన బయటకి రానివ్వకుండా ఒంటిపై యూనిఫామ్ సర్వీస్ ఉండడంతో నేను చెప్పిందే వేదవాకు అంటూ బార్య భర్తల మధ్య పచ్చని సంసారంలో చిచ్చుపెట్టిన ఆ కాందుడుపై ఉన్నతాధికారులు న్యాయమైన విచారణ చేసి నిండు ప్రాణంను బలి చేసిన కుటుంబానికి ఆదుకుంటారో వదిలి వేస్తారో తెలియాల్సి ఉంది. ప్రస్తుతం ఈ కానిస్టేబుల్ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన పోలీసుశాఖలో బదిలీ అయ్యారో లేదో తెలియదు కానీ ఈ కానిస్టేబుల్ ప్యామీలి కౌన్సిలింగ్ పేరులతో మహిళల ఫోన్ నెంబరులు తీసుకోని మీ సమస్యలు పరిష్కరిస్తామంటూ మీరు ఖాలీగా ఉన్న సమయంలో మీరు మాతో మాట్లాడండి అని చెప్పి ఫోన్ నెంబరులు ఇచ్చి ఎంతో మంది మహిళల జీవితాలను ఖాకీ వనంలో కామాందుల రాజ్యం ఏళుతుందని చెప్పవచ్చు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ, సిఐలు ఇలాంటి కామాందులపై ప్రత్యేక దృష్టి సారించకపోతే ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతాలు పట్టుతప్పుతున్నాయనే ఆరోపణలు అధికంగా వినిపిస్తున్నట్లు మరో సమాచారం. ఇప్పటికైన నిండు ప్రాణం బలి అయిన కుటుంబానికి పోలీసు ఉన్నతాధికారులు న్యాయం చేస్తారా లేకపోతే విధి నిర్వహాణలో ఉన్న పోలీసు కుటుంబానికి అండగా నిలుస్తారా అనే విషయాని వేచిచూద్దాం.

## ఆత్మకూరు రూరల్ సిఐగా బాధ్యతలు చేపట్టిన సురేష్‌కుమార్ రెడ్డి



**ఆత్మకూరు, ఆగస్టు18, ప్రభాతవార్త:** పోలీసు శాఖలో రాష్ట్ర వ్యాప ్తంగా జరిగిన సాదారణ బదిలీలో భాగంగా ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్ పరిధిలో నూతనంగా ఆత్మకూరు సర్కిల్ సిఐగా సురేష్‌కుమార్ రెడ్డి ఆదివారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఎస్ఐగా సురేష్‌కుమార్ రెడ్డి ఇదే స్టేషన్‌లో విధులు నిర్వహించారు. పదోన్నతులు పొంది తిరిగి మళ్లీ ఇదే స్టేషన్‌లో ఆత్మకూరు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టడంలో పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు సిఐ సురేష్ కుమార్‌రెడ్డికి ప్రత్యేకాభినందనలు తెలియజేశారు. శాంతి భద్రతాలపై ప్రత్యేక నిఘా ఉంచి స్టేషన్‌కు వచ్చే పిర్యాదు దారులను గౌరవ ప్రదంగా తమ సమస్యలు పరిష్కరించే విదంగా విధులు నిర్వహిస్తామని సురేష్ కుమార్‌రెడ్డి ప్రజలకు భరోసా కల్పించారు.

# శ్రీశైల మల్లన్నక్షేత్రంలో భక్త జనసందోహం

**శ్రీశైలంప్రాజేక్టు, ఆగస్టు18, ప్రభాతవార్త**

అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహాపుణ్యక్షేత్రం ఆదివారంనాడు భక్త జనసందోహంతో రద్దితో క్యూలైన్లన్ని నిండిపోయాయి. భకు ్తలు పెద్ద సంఖ్యాలో శ్రీశైలంకు తరలివచ్చారు. శ్రీశైలం రహదారులన్ని వాహనాలతో కిక్కిరిసిపోయాయి. అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యస్నానాలు అచరించి తలనీలాలు సమర్పిస్తూ తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కోరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు. కాగా మల్లన్న దర్శనబాగ్యం కొరకు భక్తుల సంఖ్యా పెరగడంతో ఆలయంలోని క్యూలైన్లన్ని నిండిపోయాయి.



క్యూలైన్లలో వేచి ఉండే భక్తులకు అల్పాహారం అందజేయడం జరుగుతుంది. ఈక్రమంలోనే దర్శనబాగ్యం కోరకు వచ్చిన భక్తులకు దేవస్థానం అదికారులు ఎటువంటి ఇబ్బందులు తలేత్తకుండా ఏర్పాట్లను చేసారు. అదే విధంగా భకు ్తల ఏర్పాట్లపై దేవస్థానం కార్యనిర్వహణాదికారి డి.పెద్దిరాజు అదికారుల నుండి ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుంది. కాగా భక్తుల రద్దితో పురవీదులన్ని సందడి చెస్తున్నాయి.